
కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
శనివారం 23, ఆగష్టు 2025 | 16 పేజీలు


# అంగన్వాడిల్లో అన్ని సేవలు : కలెక్టర్



2వ పేజీలో...



## మెక్కినోళ్లకు.. కో...అంటే కోటి

# మెక్కనంత..

7వ పేజీలో...

### కోఆర్డినేషన్‌లో వారికి లేరు సాటి.. సివిల్ సప్లయ్ అధికారుల దోబూచులాట



కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త: కో అంటే కోట్లు వచ్చి పడతాయి. ధాన్యం సేకరణ సంచులు అమ్ముకున్న ...అందులో ధాన్యం, ఆపై బియ్యం అమ్ముకున్న.... వాటిని వండే గ్యాస్ సిలిండర్ లను అమ్ముకున్న అడిగేవారు లేరు.అడ్డు చెప్పేవారు అంతకన్నా లేరు.అక్రమార్కుల నుండి వసూల్ చేసే రూపాయిలో అర్ద రూపాయి పైఅధికారులకు పంపితే చాలు ఎంతటి విషయమైన అడిగే దిక్కుండదు.వంతులు పెట్టుకొని వాటాలు పంచుకుంటూ సమాచారం అడిగిన వారిని ముప్పుతిప్పలు పెడుతున్న సివిల్ సప్లై అధికారుల తీరుపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం....


# నేడు పోలాల అమావాస్య

**వ్యవసాయ కుటుంబాలకు పెద్ద పండుగ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహణ ఎద్దులకు ప్రత్యేక పూజలు చేస్తారు..**

**సంతాన సంరక్షణకు సనాతన ఆచారం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: పొలాల అమావాస్య పండుగను ముఖ్యంగా వ్యవసాయం చేసే కుటుంబాల తో పాటు ఇతరులు కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు ముఖ్యంగా వ్యవసాయ దారులకు ఎద్దులకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు. 2వ పేజీలో...





## హుజురాబాద్ నియోజకవర్గంలో..

**ఇక్కడ రాజకీయాలు చాలా కాస్ట్లీ గురూ..**

## ఘర్ వాపస్

# ఘరూ..!

2లో..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం రాజకీయాలలో ఎప్పుడు నూతన ఒరవడిని సృష్టిస్తుంది. అందులో భాగమే 2021 అక్టోబర్ హుజురాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నిక. ఎన్నికలంటే ఇలా ఉంటాయి.. పొలిటికల్ పవర్ అంటే అలా ఉంటుంది.. రాజు తలుచుకుంటే.. దేనికి కొరత ఉండదు.. అని అభివృద్ధి పనుల నిర్మాణాలు ప్రొసిడింగ్ ఆడర్స్ వందలాది కోట్ల రూపాయల ఖర్చు హుజురాబాద్ నియోజకవర్గంలో ఆ రోజుల్లో లక్ష్మి కటాక్షం దేశ చరిత్రలోనే తునికిసలాడిందని చెప్పక తప్పదు. రాజకీయాలలో నీతివంతుడు.. నీజాయితిపరుడు, పరుల శ్రేయస్సు కోరేవాడు, విద్యావంతుడు, నిస్వార్థపరుడు లాంటి అత్యుత్తమ లక్షణాలు ఉన్న బుద్ధిమంతుడు రాజకీయాల్లో అడుగు పెట్టి ప్రజాసేవ చేయాలంటే ఆ వార్డు, ఆ గ్రామం, ఆ టిరిటోరియల్ కానిస్యూయేన్సి, ఆ అసెంబ్లీ నియోజకవర్గం, ఆ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రజలకు సేవచేయాలని రాజకీయాల్లోకి అడుగు పెట్టాలంటే పై లక్షణాలు ఎన్ని ఉన్నప్పటికి.. మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లు డబ్బులేని వాడు ఈ నియోజకవర్గంలో దుబ్బుకు గొరగాడు అన్న సామెతను నియోజకవర్గ ప్రజలు నెమరువేసుకుంటున్నారు.

# అంగన్వాడిల్లో అన్ని సేవలు

## ప్రభుత్వ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు అన్ని సేవలు అందిస్తున్నామని, తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి ఇక్కడ సేవలు పరిశీలించి తమ పిల్లల్ని చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య మాత్రమే కాకుండా పిల్లల సంపూర్ణ ఆరోగ్యం పై దృష్టి ఉంటుందని తెలిపారు. అంగన్వాడి, ఆరోగ్యశాఖ సమన్వయంతో పిల్లల బరువు, ఎత్తు, లోప పోషణ వంటివి తరచుగా పరిశీలిస్తారని తెలిపారు. దీనివల్ల పిల్లల్లో ఏమైనా లోపాలు ఉన్నా, ఎదుగుదలలో తేడాలు గమనించిన ముందే అప్రమత్తం చేస్తారని అన్నారు. ప్రతి పిల్లవాడికి రికార్డు నమోదు చేస్తారని తెలిపారు. పిల్లల్లో లోపాలు గుర్తిస్తే పరిష్కరించేందుకు వివిధ ఆస్పత్రులకు రిఫర్ చేస్తారని తెలిపారు. పుట్టిన పిల్లల నుండి ఆరు సంవత్సరాల వరకు వయసును బట్టి వారి ప్రవర్తన, ఎదుగుదలలో మార్పులు ఉండాలని, వాటిని అంగన్వాడీ ఆరోగ్య సిబ్బంది గమనిస్తారని, తద్వారా శిశువు ఆరోగ్యాన్ని అంచనా వేస్తారని తెలిపారు. ఇవన్నీ ప్రైవేట్ పాఠశాలలో ఉండవని తెలిపారు. అందువల్ల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయించాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు కావలసిన అన్ని మందులు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య



మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకొని మహిళలంతా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. మహిళలు తమ సమస్యలు శుక్రవారం సభలో తెలియజేయవచ్చని, అధికారులు పరిష్కారం చూపుతారని అన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు.

**అంగన్వాడి కేంద్రం సందర్శన:**

దుర్శేడు అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. పూర్వ ప్రాథమిక విద్య నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. వారందరికీ రోజువారీగా అందించే భోజనాన్ని స్వయంగా వడ్డించారు. సిలబస్ ప్రకారం పూర్వ ప్రాథమిక విద్య బోధించాలని అంగన్వాడీ సిబ్బంది ని ఆదేశించారు. క్రమం తప్పకుండా పిల్లల బరువు ఎత్తు కొలవాలని అన్నారు.

**ప్రభుత్వ పాఠశాల సందర్శన:**

దుర్శేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. వారితో ఇంగ్లీష్ పాఠం చదివించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. తల్లిదండ్రుల సమావేశాలు తరచుగా నిర్వహిస్తూ పిల్లల ప్రగతిని వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సిడిపిఓ సబితా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గంలో..

# ఘర్ వాపస్ షురూ..

### ఇక్కడ రాజకీయాలు చాలా కాస్ట్లీ గురూ..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం రాజకీయాలలో ఎప్పుడు నూతన ఒరవడిని సృష్టిస్తుంది. అందులో భాగమే 2021 ఆక్టోబర్ హుజురాబాద్ నియోజకవర్గ ఉప ఎన్నిక. ఎన్నికలంటే ఇలా ఉంటాయి.. పొలిటికల్ పవర్ అంటే అలా ఉంటుంది.. రాజు తలుచుకుంటే.. దేనికి కొరత ఉండదు.. అని అభివృద్ధి పనుల నిర్మాణాలు ప్రొసిడింగ్ ఆడర్స్ వందలాది కోట్ల రూపాయల ఖర్చు హుజురాబాద్ నియోజకవర్గంలో ఆ రోజుల్లో లక్ష్మి కటాక్షం దేశ చరిత్రలోనే తునికిసలాడిందని చెప్పక తప్పదు. రాజకీయాలలో నీతివంతుడు.. నీజాయితిపరుడు, పరుల శ్రేయస్సు కోరేవాడు, విద్యావంతుడు, నిస్వార్థపరుడు లాంటి అత్యుత్తమ లక్షణాలు ఉన్న బుద్ధిమంతుడు రాజకీయాల్లో అడుగు పెట్టి ప్రజాసేవ చేయాలంటే ఆ వార్డు, ఆ గ్రామం, ఆ టిరిటోరియల్ కానిస్ట్యూయేన్సి, ఆ అసెంబ్లీ నియోజకవర్గం, ఆ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రజలకు సేవచేయాలని రాజకీయాల్లోకి అడుగు పెట్టాలంటే పై లక్షణాలు ఎన్ని ఉన్నప్పటికి.. మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లు డబ్బులేని వాడు ఈ నియోజకవర్గంలో డుబ్బుకు గొరగాడు అన్న సామెతను నియోజకవర్గ ప్రజలు నెమరువేసుకుంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో ఒక వార్డు మెంబర్‌గా పోటిచేయాలంటే.. డబ్బు.. డబ్బు.. డబ్బు.. అని పోటి చేసే అభ్యర్థులు కలలో సైతంకలవరిస్తున్నారు. దేశంలో, రాష్ట్రంలో హుజురాబాద్ నియోజకవర్గం అంటేనే.. చాలా కాస్ట్లీ గురూ అని జంకుతున్నారు. అలాంటిది గత వారం రోజులుగా మరోమారు రాజకీయాలకే అక్షరాభ్యసం శ్రీకారం చుడుతూ, నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలతో పాటు 107 గ్రామాలలో రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 2021 ఉప ఎన్నిక అడుగడుగున ప్రతిబింబిస్తుంది. ఒకనాడు ఈ నియోజకవర్గంలో ఇంత డబ్బు ప్రవాహం ఉండేది కాదు.. ఈ నియోజకవర్గంలో రాజకీయ పార్టీలకు ప్రజలతో ఉన్న సంబందాలు అన్ని ఇప్పుడు ఆర్థిక సంబందాలుగా మారిపోవడంతో ఇక్కడ ఎన్నికలు చాలా చాలా కాస్ట్లీ గురూ అని గ్రామాలలో ప్రజలు వాపోతున్నారు.

**ఘర్ వాపస్ షురూ..**

నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్ నియోజకవర్గంలో అనాడు తెలుగుదేశం పార్టీలో దామోదర్‌రెడ్డి నాయకత్వంలో కాకలు తీరిన రాజకీయ ఉద్దండులు తెలంగాణ ఉద్యమం కోసం నాటి టిఆర్ఎస్ (నేటి బిఆర్ఎస్) పార్టీలో 20 సంవత్సరాలు కొనసాగారు. ఆ తర్వాత కాంగ్రెస్, బిజెపి పార్టీలలో అటు వైపుగా.. ఇటు వైపుగా ఎవరి రాజకీయ ఉనికిని వారి కాపాడుకోవడం కోసం అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీలు మారినవారు, ఎన్నికలు ముగిసాక పార్టీలు మారిన వారు గడిచిన 20 నెలల కాలంలో రాజకీయాలలోని స్థితిగతులను వారి వారి గ్రామాలలో, మున్సిపాలిటీలలో, వార్డులలో రిజర్వేషన్ల మార్పులు, చేర్పులు అన్నింటిని అంచనాలు వేస్తూ వారి రాజకీయ మనుగడ కోసం రాజకీయ పార్టీలను, ఆ పార్టీలలో ఉన్న నాయకులను, బల బలాలను ఆర్థికంగా ఆదుకునే నాయకులను అనేక




అంచనాలు వేస్తూ.. 20నెలలుగా వడపోసి.. వడపోసి.. లోకల్ ఎన్నికలు సమీపిస్తున్న ఈ వేళ, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి రాజకీయ పార్టీలలోని కొంత మంది నేతలు శాస్త్రీయమైన సూక్ష్మ పరిశీలనలో వారి రాజకీయ మనుగడ కోసం " ఘర్ వాపస్ " కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి రాజకీయ పార్టీలలో కొనసాగిన నేతలు అనేక ఒప్పందాలు కుదుర్చుకుని వేల సంఖ్యలో పార్టీలు మారి అందులో వారు ఇందులోకి.. ఇందులోని వారు అందులోకి మారి కండువాలు కప్పుకున్నారు. ఇప్పుడు స్థానిక ఎన్నికలు రావడంతో రిజర్వేషన్లు.. దానికి తగ్గట్టు ఎన్నికల ఖర్చు రూపాయలు పార్టీ, నాయకుల సహకారం ఏ మేరకు అందుతుందో.. లేదో..? అంచనాలు వేసిన నాయకులు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బయటకు వెళ్లిపోయిన పార్టీల నుండి వారం రోజులుగా సొంత గూటికి (ఘర్ వాపస్) చేరుకుంటున్నారు. జమ్మికుంట మండలంలో ఘర్ వాపస్ కార్యక్రమం వాడి వేడిగా రాజకీయ వాతవారణాన్ని సృష్టిస్తుంది. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిన్న మొన్నటి వరకు 30మంది తాజా మాజీ కౌన్సిలర్లు మరో వారం రోజుల్లో 10 మంది దాక సొంత గూళ్లకు వెళ్లడానికి చర్చలు జరిపి, ఒప్పందాలు కుదుర్చుకుని సొంత గూళ్లకు చేరుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరమైనట్లు విశ్వాసనీయ వర్గాల ద్వారా ప్రభాతవార్తకు తెలియవచ్చింది. ఇది ఇలా ఉండగా, ఇల్లందకుంట మండలంలోని కొంత మంది మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు సొంత గూళ్లకు చేరుకోవడానికి సమలోచనలు చేసినట్లు ముహుర్త బలాలు కూడా చూసినట్లు తాజా సమాచారం. ఎదిఏమైనప్పటికి హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి భారతదేశంలోనే ప్రత్యేక స్థానం చోటు చేసుకుని ఉంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పరిధిలో ఉండగా, రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ అయిన బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యునిగా పాడి కౌశిక్‌రెడ్డి ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగుతుండగా, తెలంగాణ రాష్ట్రంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన కొనసాగుతున్నది. ఈ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు సారథ్యం వహిస్తున్నాడు. 23సంవత్సరాల పాటు కమలాపూర్, హుజురాబాద్ నియోజకవర్గంలో ఏడుసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా పాలన చేసిన ఈటల రాజేందర్ నియోజకవర్గంపై కొంచెం పట్టిపట్టనట్లుగా మల్కాజ్‌గిరికి ఎంపిగా చేరువవడంతో ఈ నియోజకవర్గంలోని బిజెపి పార్టీ శ్రేణులు ఈటల రాజేందర్, కేంద్ర మంత్రి బండి సంజయ్‌ల మధ్య కొంత రాజకీయ బేధాభిప్రాయాలు పొడచూపడంతో స్థానిక ఎన్నికలు దగ్గర పడ్డ ఈ తరుణంలో బిజెపి పార్టీ శ్రేణులు రాజకీయ డోలయమానంలో కొట్టుమిట్టాడుతున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కొనసాగిన రాజకీయ పార్టీలలో కొనసాగేందుకు ఘర్ వాపస్ కార్యక్రమంలో తలమునకలై ఉన్నారు.

# నేడు పోలాల అమావాస్య

### వ్యవసాయ కుటుంబాలకు పెద్ద పండుగ

### భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహణ ఎద్దులకు ప్రత్యేక పూజలు చేస్తారు సంతాన సంరక్షణకు సనాతన ఆచారం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** పోలాల అమావాస్య పండుగను ముఖ్యంగా వ్యవసాయం చేసే కుటుంబాల తో పాటు ఇతరులు కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు ముఖ్యంగా వ్యవసాయదారులకు ఎద్దులకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు. మన సనాతన సంస్కృతిలో ప్రతి వ్రతం, ప్రతి పర్వదినం విశేషమైన అర్థాన్ని కలిగి ఉంటుంది. ఆ వ్రతాలు కేవలం ఆధ్యాత్మిక కృషి మాత్రమే కాక, సామాజిక, వైద్య, వ్యవసాయ, కుటుంబ సంబంధాల పరిరక్షణకు కూడా ఒక ముఖ్యమైన మాధ్యమం. అలాంటి ప్రత్యేక వ్రతాల్లో పోలాల అమావాస్య వ్రతం ప్రత్యేకమైనది. ఇది శ్రావణ మాసం చివరి రోజున, అంటే శ్రావణ బహుళ అమావాస్యనాడు జరుపుకుంటారు. ఈ వ్రతం ముఖ్యంగా సంతానం కలిగించుకోవడానికి, పిల్లల ఆరోగ్యం, కల్యాణం, కుటుంబ సంపద, పితృపరంపరలకు అనుగ్రహం పొందడానికి నిర్వహించబడుతుంది. పోలాల అమావాస్య రోజున, ముఖ్యంగా ఆడవారు ప్రతి పనిని ప్రొద్దునే ప్రారంభిస్తారు. తల స్నానం చేసి, స్వచ్ఛమైన దుస్తులు ధరిస్తారు. వంటగది శుభ్రం చేసి, ముందుగా వంటగది, ఆవరణలు పరిశుభ్రంగా సిద్ధం చేస్తారు. వ్రత సమయంలో వంటకు ముందే కట్టుబడి, మూడు రకాల పులుసులు, అన్నం, పాయసం, బొండాలు, వడలు, ఐదు రకాల కూరలు, మూడు రకాల రోటి పచ్చళ్ళు, రెండు రకాల పెరుగు పచ్చళ్ళు అమ్మవారికి నైవేద్యంగా సిద్ధం చేస్తారు. ఈ పండుగ రోజున పిల్లల చల్లగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ, పోలాల రూపం తయారు చేస్తారు. చిన్న మట్టితో పొలం లాగి, ఎడ్లను, గోయపొల్లడిని మట్టితో తయారు చేస్తారు. ఇది వ్రతానికి ముఖ్యమైన భక్తి చిహ్నం. ఈ ఆచారం పంటల కోసమే కాక, పిల్లల సంక్షేమం కోసం కూడా నిర్వహించబడింది. ప్రాచీన కాలంలో వ్యవసాయం ప్రధాన వృత్తి కావడంతో, పంటలు బాగా పండేలా, రైతు సంపద పెరగలా ఈ విధమైన ఆచారాలు ఉండేవి. వ్రతం ప్రారంభానికి ముందుగా గోమయంతో అలికిని చేసుకొని, వరిపిండితో అందమైన ముగ్గు వేస్తారు. ఒక కందమొక్కను ఏర్పాటు చేసి, నాలుగు పసుపుతో కూర్చిన తోరాలు అందిస్తారు. మొదట వినాయకుడిని పూజించి, తరువాత ఆకందమొక్కలోకి మంగళగౌరీ దేవి లేదా సంతానలక్ష్మీ ్మ దేవిని ఆవాహన చేసి, షోడశోపచారాలతో అర్చిస్తారు. తదుపరి, తొమ్మిదిపూర్ణంబూర్లుగారు, తొమ్మిదిరకాల కూరగాయలతో చేసిన పులుసును అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. పరంపరప్రకారం, బహుసంతానవతులైన పెద్ద ముత్తయిదువును పూజించి, కొత్త చీర, రవికల గుడ్డ పెట్టి, నైవేద్యంతో పాటు తొమ్మిది పూర్ణంబూర్లు, ఒక తోరాన్ని సమర్పించి దీవెనలు పొందాలి. తర్వాత ఒక తోరాన్నికంద మొక్కకు కట్టి, మరొకను తన మెడలో కట్టి, మిగిలిన తోరాన్ని చివరి సంతానం మొలలో కట్టాలి. ఇది సంతానం ఆరోగ్యం, ఐశ్వర్యంతో పలు కాలాలపాటు నిలవాలని సూచిస్తుంది. పూర్ణంబూర్లను వాయనంగా ఇవ్వడం ఒక ప్రాచీన నియమం. పూర్ణంబూరె అనగా పూర్ణ గర్భానికి సంకేతం. ఇది స్త్రీకు మాతృత్వం, సంతాన సంపద, భవిష్యత్తులో పిల్లల ఆరోగ్యం, విజయం సూచిస్తుంది. ఇక పసుపుతో చేసిన తోరాలు, ముత్తైదువచే సమర్పించబడటం ద్వారా ఆ దైవిక రక్షణను పొందుతారు. వ్యవసాయం కలిగిన కుటుంబాలు ఎద్దులను పూజిస్తారు. వ్యవసాయం లేకపోవడం వల్ల ఎద్దు బొమ్మలు మట్టితో చేసి పూజ చేస్తారు. ఇది పంటలు బాగా పండాలని, ఎద్దులు ఆరోగ్యంగా ఉండాలని ఆశిస్తూ, గ్రామీణ ఆచారంలో ప్రముఖంగా ఉంటుంది. గ్రామాల ప్రజలు 'పోలాంబ' అనే పేరుతో అమ్మవారిని ఆరాధించి, ఆమె ఇష్టమైన నైవేద్యాలు, చీరలు సమర్పిస్తారు. ఒక వ్రత కథ ప్రకారం, ఒక కుటుంబంలో ఏడుగురు కుమారులు, వారంతా పెళ్లి చేసుకున్న తర్వాత, ఏడవ కుమారుడి పిల్లవాడు పోలాల అమావాస్య రోజున చనిపోతాడు. ఆరు సంవత్సరాల పాటు ఆ సంఘటన జరుగుతుంది. చివరికి ఆ తల్లి భుజంలో మృత బాలుడిని తీసుకొని, భగవంతులను ఆరాధిస్తే, అంతా శుభం కలుగుతుంది. మృతులు కూడా లేచి వస్తారు. ఈ కథ వ్రతం శ్రద్ధగా చేయకపోతే, కుటుంబంలో కష్టాలు వచ్చే అవకాశం ఉందని సూచిస్తుంది. శ్రావణమాసంచివరిఅమావాస్యనాడు వ్రతం చేయడం ద్వారా, గోమయంతో అలిక, వరిపిండితో ముగ్గు, వినాయకుని, మంగళగౌరీ సంతానలక్ష్మీ ్మ పూజ, పూర్ణంబూర్లు, పులుసులు, కూరలు, వడ, బొండలు, పాయసం నైవేద్యం, పసుపుతో కట్టిన తోరాలు కందమొక్కకు, మెడకు, సంతానం మొలలో కట్టడం, ఎద్దులు లేదా మట్టి బొమ్మల పూజ ఇవన్నీ పిల్లల సుఖం, కుటుంబ ఐశ్వర్యం, పంటల సుసంపన్నత కోసం ఆచరిస్తారు. సనాతన ధర్మంలో ప్రతి వ్రతం కేవలం ఆధ్యాత్మిక కర్తవ్యం కాదు. అది కుటుంబ పరిరక్షణ, పిల్లల సంక్షేమం, వ్యవసాయ సంపద, పితృదేవతల ఆశీస్సులు పొందే ఒక శ్రద్ధా విధానం. పోలాల అమావాస్య గ్రామీణప్రాంతాల్లో, రైతుకుటుంబాల్లో, సంతాన సంపదకు కీర్తిప్రదమైనది. పిల్లల భవిష్యత్తు, కుటుంబ ఐశ్వర్యం, సంతాన రక్షణ కోసం ప్రతి స్త్రీ ఈ వ్రతాన్ని శ్రావణ అమావాస్యనాడు తప్పక ఆచరించాలి. ఈ వ్రతం ద్వారా సంప్రదాయం, భక్తి, కుటుంబ పరిరక్షణ, వ్యవసాయ ఆనందం, దేవతల అనుగ్రహం కలుగుతుంది.

# గణేష్ నవరాత్రులు శాంతియుతంగా భద్రతతో నిర్వహించాలి

## చందుర్తి పోలీసుల సూచనలు

చందుర్తి ఆగస్టు 22 ప్రభాతవార్త

చందుర్తి మండల పరిధిలోని గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా, సురక్షి తంగా జరుపుకోవాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు, రమేష్ సూచించారు. ఈ సందర్భంగా పోలీసులు పలు మార్గదర్శకాలను విడుదల చేశారు. తప్పనిసరిగా అనుమతి అవసరం..గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు ముందుగా పోలీసుల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. మండప వివరాలు, ప్రతిమ ఎత్తు, నిమజ్జనం తేదీ, ప్రదేశం వంటి సమాచారాన్ని తెలంగాణ పోలీస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసి, ఆన్‌లైన్‌లో అనుమతి పొందాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, పోలీస్ సూచనలు మండపం వద్ద స్పష్టంగా ప్రదర్శించాల్సిందిగా ఆదేశించారు. భద్రతా చర్యలు



తప్పనిసరి..విద్యుత్ కనెక్షన్లు విద్యుత్ శాఖ అనుమతితోనే తీసుకోవాలని, నాణ్యత గల వైర్లను వాడాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు నివారించడానికి నీటి బకెట్లు, ఇసుక బస్తాలు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని, శబ్ద కాలుష్యం తగ్గించడానికి రెండు స్పీకర్లకే పరిమితం కావాలని తెలిపారు. మండపం వద్ద 24 గంటలు వాలంటీర్ ఉండాలని, కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు ఫ్లెక్సీ ద్వారా ప్రదర్శించాలని ఆదేశించారు. నిషేధిత కార్యక్రమాలు నిలిపివేయాలి..మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు, అసభ్యకర నృత్యాలు పూర్తిగా నిషేధమని పోలీసులు హెచ్చరించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసేలా ప్రసంగాలు, పాటలు చేయరాదని తెలిపారు. పోలీస్ తనిఖీల కోసం ప్రతి మండపం వద్ద పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచాలని ఆదేశించారు. అప్రమత్తతతో ముందుకు సాగాలి..మండపాల వద్ద అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ నవరాత్రులు శాంతియుతంగా, సురక్షి తంగా సాగేందుకు నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ కోరారు.

# వినాయక నవరాత్రులు శాంతియుతంగా నిర్వహించాలి

## సీఐ వెంకటేశ్వర్లు.

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండలం గణేష్ మంటపం నిర్వాహకులు వినాయనవరాత్రులను శాంతియుతంగా నిర్వహించాలని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లుఅన్నారు. రుద్రంగి పోలీస్ స్టేషన్లో శుక్రవారం మండల స్థాయిగణేష్ మండపం నిర్వాహకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గణేష్ మండపానిర్వాహకులు పోలీసులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిమజ్జనంరోజు పోలీసులకు సహకరించాలన్నారు. గణేష్ మండపాలకి ఆన్లైన్ తప్పనిసరి చేసుకోవాలి. పరిమితికి మించి డీజే సౌండ్లనుపెట్టుకోవద్దని,




ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్ర ప్రశాంతంగాజరుపుకోవాలని సూచించారు. అలాగే మండపాల వద్ద విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని, మండపం వద్ద సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలనిసూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్‌సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గణేశ్‌మండపాల ఏర్పాటు, నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసుశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాలని, గణేష్‌మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడటం, అసభ్యకర నృత్యాలుచేయడం, అన్యమతస్తులను కించపరిచే ప్రసంగాలు చేయడం, పాటలుపాడడటం నిషేధమన్నారు. నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సందేహాలను నివృత్తిచేసుకోవాలని లేదా 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని. ఈకార్యక్రమంలో ఎస్ఐ బి శ్రీనివాస్, ఏఎస్ఐ గంగరాజు, కానిస్టేబుళ్లు,పోలీస్‌సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

చందుర్తి ఆగస్టు 22 ప్రభాతవార్త

పాడి పరిశ్రమ అభివృద్ధి కి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పనుల జాతరలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘం ఆధ్వర్యంలో చందుర్తి మండలం సనుగుల గ్రామంలో లబ్దిదారులకు పాడి గేదెల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై గెదలను పంపిణీ చేశారు.. గోవిందరాజుల స్వామివారిని ఆది శ్రీనివాస్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు..గతంలో ప్రతి గ్రామంలో పశు సంపద ఉండేదని మారుతున్న కాలానికి అనుగుణంగా పశు సంపద తగ్గిపోతుందని అన్నారు.ప్రస్తుతం మారుమూల ప్రాంతాల్లో సైతం పాల ప్యాకెట్ల పై ప్రజలు ఆదరపడుతున్నారని అన్నారు...రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కులాల ద్వారా పాడి రైతులకు చందుర్తి మండల పరిధిలో 21 యూనిట్లను, సనుగులలో 7 యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. లబ్ధిదారులు ముందుకు వస్తే ప్రతి ఇంటికి ఒక గేదెను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేస్తామని తెలిపారు...ఇప్పుడు ఉన్న యూనిట్లకు అదనంగా మంజూరు అయ్యేలా



చేస్తానని తెలిపారు.. స్వయం ఉపాధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు..మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పాడి పరిశ్రమ మరింత అభివృద్ధి చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు..గతంలో ఇందిరమ్మ పేదలకు ఇళ్ళు ఇస్తే మల్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో మళ్ళీ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని గుర్తు చేశారు . పది సంవత్సరాలు ప్రజలు ఎదురు చూసిన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని,దేశంలో ఎక్కడ లేని విదంగా రాష్ట్రంలో సన్నం బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్య శ్రీ 10 లక్షల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు..ఎర్ర చెరువు పటేల్ చెరువులకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని సనుగుల గ్రామంలోని ఎర్ర చెరువు పటేల్ చెరువుల, ఆశిరెడ్డిపల్లి కొత్తచెరువు కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఇందులో భాగంగా ఉన్నటువంటి రోజున అధికారులు సర్వే చేశారని త్వరలోనే నివేదిక రానున్నట్లు తెలిపారు.. ఈ చెరువులో మన ప్రాంతంలో తూర్పు పడమరల ఉన్నాయని ఇవి పూర్తిగా నీటితో నిండితే మన ప్రాంతంలో భూగర్భ జలాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులకు సాగునీటితో పాటు త్రాగునీరు పుష్కలంగా ఉంటుందని పేర్కొన్నారు..గతంలో సిరిసిల్లకు ఎన్టీఆర్ వచ్చిన సందర్భంగా వారి నోటి నుండి ఎర్ర చెరువు పటేల్ చెరువు అని విన్నామే కానీ మళ్లీ వాటిని పట్టించుకున్న వారే లేరని అన్నారు.. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో మీ బిడ్డగా వాటి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు...సనుగుల గ్రామంలోని గంగిరెడ్డుల కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం తో పాటు మిగతా పనులను తొందరగా ప్రారంభం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, ఎగోలపు శ్రీనివాస్, నాగరాజు, రామిని సాయి,బొల్లిపల్లి చిరంజీవి, సురేందర్ రావు జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చందుర్తి ఆగస్టు 22 ప్రభాతవార్త

గ్రామాల్లోని రైతులు, రైతు కూలీలు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి మండల పరిషత్ అభివృద్ధి అధికారిని రాధ అన్నారు, ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమంలో భాగంగా సనుగుల గ్రామంలో 90 వేల రూపాయలతో ఎగోలపు శ్రీనివాస్ నిర్మించిన పశువుల పాకను శుక్రవారం ఎంపిడిఓ ప్రారంభించినారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో వివిధ రకాల పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో, ఉపాధిహామీ ఏపీవో రాజయ్య,ఎం పి ఓ ప్రదీప్, పంచాయతి రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఈసీ అశ్విని, టిఏ నాగరాజు పంచాయతీ కార్యదర్శి అనిల్ నాయకులు బోల్లిపెల్లి చిరంజీవి, నాగరాజు గౌడ్, సురేందర్, సాయి పాల్గొన్నారు

## జీవితం మీద విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య.

ప్రభాత వార్త కోనరావుపే



అనారోగ్యం కారణాలవల్ల ఆత్మహత్య చేసుకుంటున్నానని తను రాసిన ఉత్తరంలో పేర్కొన్న విషయాలను పలువురని కంటతడి పెట్టించింది . వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటనను పలువురని కలిసివేసింది. కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామానికి చెందిన బోయిని మల్లేశం (55) అనే వృద్ధుడికి తల్లి దుర్గవ్వ వృద్ధాప్యంలో ఉండగా. భార్య లక్షి ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ముగ్గురు కుమార్తెలకు పెండ్లిలు చేసి అత్తగారింటికి పంపారు. మృతుడు మల్లేశం టైలరింగ్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో కడుపులో కనితి కాగా ఆపరేషన్ చేయించుకున్నాడు. కొన్ని రోజుల తర్వాత మళ్లీ మూత్రంలో మంట రావడంతో వైద్యులకు సూపించగా ప్రోస్టేట్ గ్రంధి పెరిగిందని ఆపరేషన్ చేయించాలని చెప్పడంతో మళ్లీ ఆపరేషన్ చేయించుకున్నాడు. అయినా మూత్రము మంట తగ్గకపోవడంతో జీవితం మీద విరక్తి చెంది నిమ్మ పెల్లి గ్రామ శివారులోని విద్యుత్ సబ్స్టేషన్ దగ్గరలో ఉన్న ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య పల్పడ్డాడు. కాగా తన ఉత్తరంలో జీవితం మీద విరక్తి చెంది చనిపోతున్నానని, నాకు ఎవరు శత్రువులు లేరని, ఆరోగ్యం సహకరించడం లేదని, నేను ఉరి వేసుకుని చనిపోతున్నందుకు నన్ను క్షమించాలని. బంధువులకు గ్రామస్తులకు చివరి నమస్కారమా అని చెప్పి తన ఉత్తరంలో పేర్కొని మృతి చెందిన సంఘటనను పలువురిని కంటతడి పెట్టించింది. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ప్రశాంత్ రెడ్డి తెలిపారు

## పాఠశాలలోకోతుల దాడిలో చిన్నారికి గాయాలు

ప్రభాతవార్త కొనరావుపేట



కోతుల దాడిలో పదవ తరగతి విద్యార్థికి గాయాలయ్యాయి. కోనరావుపేట మండలం బావుసాయిపేట ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న షేక్ రేష్మ అనే విద్యార్థి పై కోతి దాడి చేయగా గాయపడింది దీంతో గమనించిన ఉపాధ్యాయులు కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించారు. గ్రామంలో కోతుల బెడద ఎక్కువ ఉందని ప్రజలు భయాందోళన గురవుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి కోతుల బెడద లేకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కోరుట్ల వార్త



## గణేష్ మండపాల వద్ద నిబంధనలు పాటించకుంటె నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటాం



**భీమారం/మేడిపల్లి, ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక మేడిపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మేడిపల్లి, భీమారం రెండు మండలాల గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులతో ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నవరాత్రులలో గణేష్ మండపాలలో ఎవరైనా నిర్వాహకులు డిజె సప్పులు పెట్టినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్వాహకులు ప్రతి మండపం దగ్గర విద్యుత్తుకు సంబంధించిన భద్రతను పాటించాలని అన్నారు. ప్రతి మండపం ప్రవేశ ద్వారం వద్ద ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ కోసం 1912 హెల్ప్ లైన్ నెంబర్ ను, ట్రాన్స్కో ఏ ఈ, లైన్ మెన్, జేఎల్ఎం ల ఫోన్ నెంబర్లు పెట్టాలని అన్నారు. ప్రమాదాలు జరగకుండా ట్రాన్స్కో అధికారులు ఇచ్చిన సూచనలు పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలతో భక్తితో సంతోషంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. అజాగ్రత్తతో చేసే చిన్న చిన్న పొరపాట్ల తో ప్రాణాలు కోల్పోయే ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. ప్రతి ఒక్క నిర్వాహకులు గణేష్ మండపాలను ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. గణపతి మండపాల వద్ద పేకాట ఆడటం కానీ, మత్తు పదార్థాలు సేవించడం కానీ చేయకూడదని తెలిపారు. మేము నిరంతరం మండపాలను పర్యవేక్షిస్తామని ప్రతిరోజు రాత్రి 10 గంటల తర్వాత మైకులు బంద్ చేయాలని, సూచనలను పాటించకపోతే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్క గణేష్ మండపంలో సీసీ కెమెరాలు పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం మండలాల తహసిల్దార్ లు మునీందర్, రవి కిరణ్ లు, భీమారం ఎంపీడీవో నీరజ, ట్రాన్స్కో మేడిపల్లి ఏఈ అర్జున్, సబ్ ఇంజనీర్ హరిప్రసాద్ లు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన దేశాయిపేట యువకుడు

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండలం దేశాయి పేట గ్రామానికి చెందిన నాగుల నరేష్ ఉస్మానియా యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంటల్ నందు ప్రొఫెసర్ మృదుల లక్కరాజు ఆధ్వర్యం లో తాను చేసిన పరిశోధన “ఫిక్షన్ టు ఫిలిం: ఏ స్టడీ అఫ్ సెలెక్టెడ్ ఫిలిం ఆడపిటషన్స్ అఫ్ సి.యస్ లెవీస్, జె.ఆర్ఆ.ర్ టోల్కిన్ అండ్ జెకె రౌలింగ్“ గాను డాక్టరేట్ పొందారు. చిన్నప్పటి నుండి గవర్నమెంట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకున్న నరేష్ పీజీ ఎంట్రన్స్ లో రాష్ట్ర స్థాయి లో ప్రథమ రాంక్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీజీ అత్యధిక జీపీ తో ప్రథమ స్థానం లో నిలిచితర్వాత జాతీయ స్థాయిలో నిర్వహించిన యూజీసీ నెట్ జెఆర్ఎఫ్ ఎగ్జామ్స్ లో అల్ ఇండియా సెవెంత్ రాంక్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీ లో పీహెచ్డి ప్రవేశం పొందెను. తెలంగాణ గవర్నమెంట్ ఇటీవల నిర్వహించిన రిక్రూట్మెంట్ లో ఆరు ఉద్యోగాలు సాధించిన నరేష్, ప్రస్తుతం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సైన్స్ వింగ్ లో లెక్చరర్ గా ఉద్యోగం చేస్తున్నారు. మారుమూల గ్రామం నుండి పిహెచ్డ్ వరకు ఎదిగిన నరేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యగం సాధించడమే తన లక్ష ్యంగా చెప్తున్నాడు. ఈ సందర్భం నరేష్ ను మండల ప్రజలు, గ్రామస్థులు అభినందిస్తున్నారు.

## కమ్యూనిటీ ఇంకుడు గుంతల ప్రారంభం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2025 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి పనుల జాతర సందర్భంగా శుక్రవారం ఎంపీడీవో ఓదెల రామకృష్ణ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కలిసి కమ్యూనిటీ ఇంకుడు గుంతలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పనుల జాతర 2025 సంవత్సరం గా గ్రామసభలో వ్యక్తిగత పనులకు సంబంధించి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. మల్టీపర్పస్ వర్కర్లు కొంతం రాజం, మోర్తాటి పెద్దులు, బొల్లె గంగాధర్, సత్తమ్మ లను మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మన్ చింతకుంట సాయి రెడ్డి, పి ఆర్ ఏ ఈ సుచరిత్, కార్యదర్శి నవీన్, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండప నిర్వాహకులు నిబంధనలను పాటించాలి!!

### మెట్పల్లి డిఎస్పి రాములు

**కోరుట్ల, ప్రభాతవార్త :** గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధ నలు పాటించాలని మెట్పల్లి డీఎస్పీ రాములు సూచించారు. శుక్రవారం పట్టణంలోని వాసవి కళ్యాణ భవనంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో గణేశ్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ



సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మండపం నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించు కోవాలని పేర్కొన్నారు. రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ సిస్టమ్ నిలిపి వేయాలని, డీజే లు నిషిద్ధమని పేర్కొన్నారు. మండపాల వద్ద పర్యవేక్షణ కోసం కమిటీ సభ్యులు ఎల్లప్పుడు అందు బాటులో ఉండాలని, ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మండపాల వద్ద భక్తి భావంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేసి కేసుల్లో ఇరుక్కోవద్దన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో రామకృష్ణ, విద్యుత్ డిఈ గంగారం, ఇరిగేషన్ ఏఈ సిరాజ్ , గణేశ్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి మాత వద్ద కుంకుమ పూజ


**భీమారం, ప్రభాతవార్త :**



శ్రావణ మాసం సందర్భంగా భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమారంలో శ్రీ సరస్వతి మాత వద్ద కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని పాఠశాల లోని సరస్వతి మాతకు కుంకుమపూజ నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జవ్వాజి అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమం లో చెక్కపెల్లి రఘు, బసవరాజుల రాజు, పల్లి అర్జున్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి ద్యావనపెల్లి సరోజ, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గౌడలకు ఇచ్చిన ఎన్నికల హామీ నెరవేర్చాలి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



గౌడల కు మద్యం షాపులలో 25!! శాతం రిజర్వేషన్ ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చి మేనిఫెస్టో లో పెట్టి ఇప్పుడు పాత వాటినే కొనసాగించడం గౌడ జాతిని మోసాగించడమే అవుతుందని పలువురు గౌడ సంఘం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటమే 25!! రిజర్వేషన్ ఇవ్వాలని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాల్సిందిగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు స్పందించిన ఎమ్మెల్యే మంత్రులతో చర్చిస్తానని, ముఖ్యమంత్రి కు లెటర్ పెట్టి నావంతు పూర్తి సహకారాన్ని అందజేస్తానని మాటిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల గౌడ కులస్తులు మేడిపల్లి మాజీ సర్పంచ్ బొంగోని రాజు గౌడ్, మేడిపల్లి సర్వాయి పాపన్న జిల్లా ఉపాధ్యక్షుడు బొంగోని మల్లేష్ గౌడ్, రాగోజిపేట, భీమారం మాజీ సర్పంచ్ బాలసాని మారుతి గౌడ్, ఉత్కం శంకర్ గౌడ్, గుగ్గిల రవి గౌడ్,యాగండ్ల శ్రీనివాస్ గౌడ్,ముస్కె జలంధర్ గౌడ్,నాగేల్లి మహేందర్ గౌడ్, దీకొండ రమణ,ఉత్కం అజయ్ గౌడ్ కుంట బక్కన్న, కోటగిరి రాజా గౌడ్, గర్వందుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## డివైడర్లను తొలగించాలని కమిషనర్ కు వినతి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని హాజీపురా ప్రాంతంలోని అబ్దుల్ కలాం రోడ్ మలుపు వద్ద నేషనల్ హైవే డివైడర్లు స్థానిక ప్రజలకు, రోడ్డుపై ప్రయాణిస్తున్న వాహనదారులకు అసౌకర్యంగా ఉందని అట్టి డివైడర్లను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ డివైడర్ల వల్ల ప్రజలు రోడ్డును దాటి వెళ్లడం ప్రమాదకరంగా మారిందని, వాహనాలు అత్యవసరంగా మలుపు తీయాల్సిన సందర్భాల్లో కూడా సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో స్కూల్ బస్సుకు రోడ్డు ప్రమాదం జరిగి కరెంట్ ట్రాన్స్ మునకు ఢీకొనడం జరిగిందని, ముఖ్యంగా స్కూల్ పిల్లలను తీసుకువెళ్ళే ఆటోలు, బస్సులు, వృద్ధులు, వాహనదారులకు, అంబులెన్స్ లాంటి అత్యవసర వాహనాలకు రాంగ్ రూట్లో ప్రయాణం వలన ఇది సీరియస్ ఇబ్బందిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అబ్దుల్ వాసిద్, 2వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ అబ్దుల్ ముస్బిత్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల కల్వ కోట యందు టై, బెల్టుల విరాళం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మేడిపల్లి మండలం కల్వకోట గ్రామంలోని ప్రాథమిక పాఠశావిద్యా కమిటీ మాజీ చైర్మన్ చిరుత విజయ్ విద్యార్థులందరికీ టై, బెల్టులు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటుకం సురేందర్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు చిరుత విజయ, సుజాత, ఉస్మాన్, సుధాకర్, సునీల్ కుమార్, సుమలత, మంజుల, లింగంపల్లి భరత్, అదే రమేష్, ఎల్ల రాజేష్, గుగ్గిళ్ళ సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా సాంబారి కళావతి

జగిత్యాల, టౌన్ ప్రభాత వార్త:



రాష్ట్ర బిజెపి అధిష్టానం పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యవర్గాల్లో మహిళల ప్రాధాన్యత ను పెంచాలనే లక్ష్యంతో పనిచేస్తుందన్నది పార్టీ వర్గాల మాట. ఇదే కోవలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలను, నాయకులను గుర్తిస్తూ బిజెపి బలోపేతానికి చేసిన కృషిచేస్తున్న వారికి పెద్దపీట వేస్తున్నదన్నది పార్టీ వర్గాల్లో చర్చ. ఇదే క్రమములో జగిత్యాల పట్టణానికి చెందిన( పద్మశాలి సంఘం డైరెక్టర్) సాంబారి కళావతి పార్టీకి చేసిన కృషిని గుర్తించిన పార్టీ అధిష్టానం బిజెపి పార్టీజగిత్యాల జిల్లా కార్యదర్శి గా నియమించింది. బిజెపి లో క్రమశిక్షణ కలిగిన మహిళా కార్యకర్తగా గుర్తింపుతో సమర్థవంతంగా భాద్యతలను కళావతి నిర్వహించడం జరిగిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలోనే కళావతిని ని బీజెపి జిల్లా కార్యదర్శి గా నియమించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. తనపై ఎంతో నమ్మకంతో తన నియామకానికి కృషి చేసిన ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్న, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు మోరపెల్లి సత్య నారాయణరావు, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబుతోపాటు నా శ్రేయోభిలాషిలాషులందరికి సాంబారి కళావతి కలసి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యాబోధనలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న జూపక సుదర్శన్

### టి.ఎల్.ఎం. మేలలో ప్రథమ స్థాయిలో ఎంపిక

బీర్‌పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో పీఎం శ్రీ జెడ్.పి.హెచ్.ఎస్ బీర్పూర్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యాధికారి ఎస్. నాగభూషణం ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు మండల స్థాయి టి.ఎల్. ఎం మేల నిర్వహించడం జరిగిందని, ఇందులో పీఎం శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో విధులను నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం ప్రథమ స్థానంలో ఎంపికై ప్రశంస పత్రం అందుకున్నారు.బహుళ తరగతి బోధన టి ఎల్ ఎంబాక్స్ "కర్రను తిప్పండి పదాలు చదవండి రాయండి" టైటిల్ తో ఇందులో "లో కాస్ట్ నొ కాస్ట్ "తో వృధాగా రోడ్డు పైన పడేసిన వట్ట డబ్బాలను సేకరించడం జరిగింది , పేపర్లు



, ఆరు వట్ట బింగిరేలు చక్రాలు, కర్రలు, ఎఫ్ ఎల్ ఎన్ అనుగుణంగా, పాఠ్యాంశ బోధనకు అనుగుణంగా,ఏకో ఫ్రెండ్లీ మెటీరియల్ తో మరియు క్రియేటివిటీ ఇన్నోవేషన్ తో తయారుచేసిన ఈ బాక్స్ ఒకే సమయంలో వివిధ తరగతులు ఒకటి నుండి ఐదు తరగతుల వరకు విద్యార్థులు చదవడం, రాయడం సామర్థ్యాలు పెంపొందించడానికి అనుగుణంగా ఉన్నది,తెలుగు విభాగంలో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో ఎంపిక కావడం జరిగిందని అలాగే అదే పాఠశాలలో గణిత విభాగంలో మూడవ స్థానంలో ఉపాధ్యాయురాలు మ్యాన రమాదేవి ఎంపికయ్యారని తెలిపారు. వీరితో పాటు ఏం.హేమలత, పి.ఎజ్రా శాస్త్రి, డి.శ్రీదేవి, కే.శిరీష, ఎం. నాగరాని, ఎం రమాదేవి, కె సిరి చందన, సిహెచ్ అంకిత లు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైనట్టు తెలిపారు ఎంపికైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లను , ప్రశంస పత్రాలను మండలం ఎంపీడీవో భీమేశ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగభూషణం, ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో భీమేష్,వివిధ సబ్జెక్టుల జడ్జిమెంట్ లు, జడ్పిహెచ్ఎస్ బీర్పూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సంఘనపట్ల నారాయణ మూర్తి పాల్గొన్నారు, వివిధ కేటగిరిలలో ఎంపికైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులను పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు కుమార్, ప్రధాన కార్యదర్శి మంజునాథ్, రాష్ట్ర నాయకులు సత్యరాజు, భాస్కర్ రెడ్డి ,బొమ్మకంటి శ్రీను మరియు మండల కార్యవర్గ సభ్యులు , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రల శ్రీలత, ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

## తెలంగాణ మోడల్ స్కూల్లో సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లెల్లో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఇందులో భాగంగా జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ లో 10 లక్షల తో నిర్మించనున్న వంటగది నిర్మాణానికి శంకుస్థాపన చేసి మోడల్ స్కూల్లో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన అనంతరం మోడల్ స్కూల్లో వసతులు విద్య బోధన బోజన వసతి గురించి తెలుసుకొని విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల మౌలిక వస్తువులు కల్పనకు నాణ్యమైన విద్యాబోధనకు కృషి చేస్తున్నారని వేసవిలో ఉపాధ్యాయులకు నూతన సాంకేతిక పై కోచింగ్ ఇవ్వడం జరిగిందని నేడు ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సాంకేతికత పై విద్య బోధనతో పాటు విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం ద్వారా నాణ్యమైన భోజన వసతి కల్పించడం జరిగిందని తెలిపారు ఈకార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి ఎంఈఓ గాయత్రి ఎంపీ ఓ రవి బాబు డిఈ మిలింద్ ఏఈ రాజ మల్లయ్య మాజీ సర్పంచ్ లు రజిత శేఖర్ బొడ్డు దామోదర్ ప్రిన్సిపాల్ సరిత దేవి వైస్ ప్రిన్సిపల్ నాగేష్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు రెవెన్యూ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి పనుల జాతర ప్రారంభం

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో పనుల జాతర 2025 కార్యక్రమంలో బీర్పూర్ గ్రామపంచాయతీ నందు ఘనంగా ప్రారంభించారు . పనుల జాతర కార్యక్రమం లో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మండలంలోని అన్ని గ్రామాలలో పశువుల షెడ్డు లు, గొర్ల షెడ్డు లు మరియు కమ్యూనిటీ సోక్ పిట్ లు మార్కింగ్ ఇచ్చి ప్రారంభించడం జరిగినదని ఎంపీడీవో భీమేష్ తెలిపారు.అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ఎక్కువ రోజులు పని చేసిన ఉపాధి హామీ లబ్దిదారు నకు, ఎక్కువ రోజు లు పని చేసిన దివ్యాంగుల నకు, ప్లాంటేషన్ పని లో ఎక్కువ రోజు లు పని చేసిన వారికి, మరియు ఒక మాల్టిపర్పస్ వర్కర్ ను సన్మానించి అభినందించడం జరిగిందని తెలిపారు. లో ఎంపిడిఓ భీమేష్, పాక్స్ ఛైర్మన్ రామచంద్ర రావు, మాజీ ఎంపీపీ రమేష్, ఏపీవో, ఈసీ, పంచాయతీ కార్యదర్శి నరేష్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పి.ఆర్.టి.యు,టి.ఎస్ మహా ధర్నా గోడపత్రిక ఆవిష్కరణ

బీర్‌పూర్ ప్రభాత వార్త




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో పి ఆర్ టి యు టి ఎస్ యూనియన్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరణ చేశారు.సెప్టెంబర్ 1 వ తేదీ రోజున ఇందిరా పార్క్ వద్ద సి.పి.ఎస్ రద్దుకు నిరసన గా పిఆర్.టి.యు,టి.ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా చేపడుతున్నట్టు పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు కుమార్ సంఘ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయులు అంతా కలిసి విజయవంతం చేస్తామని ఆకాంక్షి ంచారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సత్యరాజ్ (జి హెచ్ ఎం కోల్వాయ్), శ్రీనివాస్ రెడ్డి (జిహెచ్ఎం బీర్పూర్) నర్సింహా మూర్తి, బొమ్మకంటి శ్రీనివాస్, వి.భాస్కర్ రెడ్డి, జూపాక సుదర్శన్, మండల అధ్యక్షులు కుమార్ సంగ, ప్రధాన కార్యదర్శి పి.మంజునాథ్, ఎస్.శ్రీనివాస్, బి.నాగరాణి, వి.అనిల్, ఎస్.లచ్చయ్య, గంగారాం, మధుకర్, సాయిరాం, ప్రసాద్, అక్షయ్, మంజుల ధరణి, ఉమా, జయలలిత, సి ఆర్ పి సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్షి ్మ సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం రోజున శ్రావణ మాసం, శుక్ల పక్షం, ఆఖరి శ్రావణ శుక్రవారం చతుర్ధశి పర్వదినం పురస్కరించుకొని, 60 మంది మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం, మరొక్క మాతను ఎంపిక చేసిన వారి కి చీరను ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి వడ్లగట్ట గోపి స్వాతి వారు బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు స్వాతి, లత, ప్రసన్న, లత, లక్షి ్మ, జయ శ్రీ, అన్నపుర్ణ, పద్మావతి, తార, తదితరులు భక్తులు

## మాజీ ప్రజా ప్రతినిధులకు ఆరోగ్య భీమా పథకం కల్పించాలి

### మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

మాజీ మంత్రివర్యులు జి. రాజేశం గౌడ్ మాజీ మంత్రి సుద్దాల దేవయ్య మాజీ మంత్రి ఆంజనేయుల శుక్రవారం శాసనసభ కార్యదర్శి నరసింహాచారి ని అసెంబ్లీలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా శాసనసభ ఆరోగ్య పథకం (ఎల్ హెచ్ ఎస్) కింద ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలకు కూడా క్యాష్‌లెస్ క్లెయిమ్ సౌకర్యం అందించే ప్రతిపాదనను ముందుకు పెట్టారు.దీనిపై స్పందించిన శాసనసభ కార్యదర్శి నరసింహాచారి ఈ విషయాన్ని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కూడా చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## పూరనిపేట శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో ఘనంగా మాతలచే కుంకుమ పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ న్యూ బస్టాండ్ సమీపంలో పూరనిపేట లో కొలువై ఉన్న శ్రీ శివపంచాయత్ లక్షీ ్మ నరసింహస్వామి దేవాలయం లో ఆలయ అర్చకులు లక్షీ ్మ నరసింహస్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యులు వారి అధ్వర్యంలో 2025 ఆగస్ట్22 శ్రావణ మాసం చివరి శుక్రవారం , శుక్ల పక్షం,చతుర్ధశి పర్వదినం ను పురస్కరించుకొని మాతలచే అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన లలితా సహస్ర నామాల స్థోత్ర పారాయణం చేశారు పారాయణం అనంతరం శ్రావణ మాసం సందర్భంగా మాతలు ఒకరికొకరు పసుపు కుంకుమ వాయినాలు ఇచ్చుకున్నారు తదుపరి అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమము నందు దేవాలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మొరం రవాణా పై ఆర్డీవో కు పిర్యాదు

మెట్ పల్లి,ప్రభాతవార్త: పట్టణ శివారులో గుండు గుట్టల నుండి అక్రమ మొరం తరలింపు అడ్డుకోవాలని మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్ కు పలువురు రైతులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. పట్టణ శివారు వెంకట్రావుపేట, రేగుంట లో ఉన్న పొలాల తోవలో గుండు గుట్టలను నిత్యం జెసిబి లతో కొంతమంది గ్రూపులుగా ఏర్పడి నిత్యం మూడు నాలుగు జెసిబి లు 20 పైగా ట్రాక్టర్లతో మొరము తరలిస్తున్నారని తెలిపారు. అక్రమ మొరం తీసుకెళ్లేటప్పుడు ట్రాక్టర్ లు అతివేగంగా రావడం, రాత్రి,పగలు కూడా ట్రాక్టర్లు తిరగడం పంట పొలాలు వెళ్లే దారి పూర్తిగా ధ్వంసం అయిందని,అంతేకాకుండా అనుభవం లేని లైసెన్స్ లేని డ్రైవర్లతో పొలాల్లో ట్రాక్టర్లు దించడం దీని ద్వారా పంటలు ధ్వంసం అవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో తహసీల్దార్ కు మొరము తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చినా వారు పట్టించుకోలేదని.. మొరం డిమాండ్ ఎక్కువ ఉండడంతో జెసిపిల ద్వారా గుండు గుట్ట నుండి తీసుకొచ్చి డ్రంపులు చేస్తూ అధికారులు చూసి చూడనట్టు వ్యవ హరిస్తున్నారని అన్నారు. మాసమస్యను వెంటనే పరిష్కరించాలని అక్రమ మొరంపై చర్యలు తీసుకోవాలని కెనాల్ వెంట సిసి రోడ్డుపై ఉన్న వెహికల్స్ తీయించి మాకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం,ఒజ్జల బుచ్చిరెడ్డి, ఎర్రోళ్ల హను మాండ్లు,ఆకుల నరేష్, నారాయణ, బొడ్ల ఆనందు,ఒజ్జల శ్రీనివాస్, కురుమ సాయిలు, లక్ష్మణ్,యమ రాజయ్య, అరిగేలా లక్ష్మణ్,జెట్టి శ్రీనివాస్,బాలరాజు, సంజీవ్,గంగారెడ్డి,సురేష్ దేవయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## వినాయక ఉత్సవాల్లో డీజే లు నిషేధం

### ఎస్.ఐ కిరణ్ కుమార్.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** వినాయక ఉత్సవాల్లో డీజేలు పెట్టరాదని, సౌండ్ పొల్యూషన్ వల్ల ప్రజల ప్రాణాలకు హాని కలిగిస్తున్న డీజేలపై నిషేధం ఉందని మెటుపల్లి ఎస్.ఐ కిరణ్ కుమార్ శుక్రవారం పేర్కొన్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..డీజేలకు ఎలాంటి అనుమతులు ఇవ్వడం జరగదని, డీజేల కారణంగా వృద్ధులు,చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎవరైనా డీజే లు పెట్టినట్లు తెలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ

కోరుట్ల, ప్రభాతవార్త :



సనాతన ధర్మ ప్రచార సమితి కోరుట్ల ఆధ్వర్యంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా నిర్వహించిన "అన్నపూర్ణ అమావాస్య అన్నప్రసాద సేవ" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ముందుగా గోపూజ, అన్నపూర్ణ దేవి పూజ అనంతరం జరిగిన అన్న సంతర్పణలో పట్టణం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పాల్గొన్నారు. శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర్ శర్మ నేతృత్వంలో స్థానిక అర్చకులు భానుమూర్తి, దివాకర్ శర్మ వేదోక్తంగా పూజలు నిర్వహించారు. సుమారు 1200 మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించి పుణ్యఫలాన్ని పొందారు. ఈ సందర్భంగా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ సనాతన భారత సంప్రదాయంలో భాగంగా పితృదేవతల సంతృప్తి, సమాజంలో భక్తి భావం పెంపొందించే ప్రయత్నంలో ఇలాంటి కార్యక్రమాలు ప్రతి అమావాస్య రోజున కొనసాగుతాయన్నారు. ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు, సభ్యులకు, సేవలో పాల్గొన్న భక్తులు, కార్యకర్తలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ముమ్ముందు మరింత పెద్ద స్థాయిలో ఈ అన్నప్రసాద సేవ కొనసాగించాలనే సంకల్పాన్ని ఈ సందర్భంగా సమితి ప్రకటించింది. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష కార్యదర్శులు మంచాల జగన్, బట్టు హరికృష్ణ, అన్న ప్రసాద సేవ చైర్మన్ వనపర్తి చంద్రమోహన్, కన్వీనర్ గంప శివకుమార్, నిర్వాహకులు మంచాల రమేష్, వొటారి చిన్నరాజన్న, అందె శివ ప్రసాద్,పల్లెర్ల మహేందర్, కంటం సదాశివ్, మంచాల రాజలింగం, శ్రీపతి రమేష్, కట్కం రంజిత్, సాడిగె మహేష్, కొండబత్తిని అనంత కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలి.

కమిషనర్ మోహన్.



**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలని ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని విశ్రాంతి భవనం ఎదురుగా మరియు వెంకట్రావుపేట్ శివారులో మొక్కలు నాటి వాటిని సంరక్షింపజేయాలని ఉద్దేశ్యంతో పట్టణంలోని 12, 22వ వార్డ్ లో జాతీయ రహదారి ప్రక్కన మినీ ప్రకృతి వనం ఏర్పాటు చేసి పూల మొక్కలు మరియు వివిధ రకాల మొక్కలను కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో మొక్కలను నాటడం జరిగింది. వెంకట్రావుపేట శివారులో 100 మొక్కలు నాటి కమిషనర్ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా మెట్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి ఇరువైపులా మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపిపారు. మొక్కలు కావలసినవారు మున్సిపల్ కార్యాలయంలో పూల పండ్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయని మొక్కలు కావలసినవారు తీసుకు వెళ్ళలని తెలిపారు. రహదారిపై నాటిన మొక్కలకు ప్రతినిత్యం ట్యాంకర్ ద్వారా నీరు పోయాలని మరియు మొక్కల చుట్టూ సాసరింగ్ ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించినారు. ప్రతి ఒక్క మొక్కను కాపాడాలని అవి మనకు ఆక్సిజన్ ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మోహన్, శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ నూతన కమిటీ ఏర్పాటు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ఆధ్వర్యంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయానికి ఈరోజు పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్, కార్యవర్గం ఆధ్వర్యంలో ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు. . ఆలయ కమిటీ చైర్మన్ గా జిల్లా ధనుంజయ్, డైరెక్టర్లుగా అందె రాజేంద్రప్రసాద్, ఆడెపు నరేష్, కటుకం రవి కుమార్, అందె సురేష్,రుద్ర సురేష్ లు ఎన్నికయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ జిల్లా ధనుంజయ్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్ గా నియమించిన సంఘ అధ్యక్షులు, కార్యవర్గానికి, సంఘ నాయకులకు, కుల పెద్దలకు, శాశ్వత సభ్యులకు, భక్తులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆలయంలో జరిగే కార్యక్రమాలు, ఉత్సవాలు, పండగలు నిర్వహిస్తూనే ఇంకా కొత్తగా ఉత్సవాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలు మా ఆలయ కమిటీ సహకారంతో చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, ఉపాధ్యక్షులు కటుకం వినయ్ కుమార్, సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి, కోశాధికారి



అందె రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి ర్నాచందర్, అంగరి రామకృష్ణ, చెన్న శ్రీనివాస్, నల్ల ప్రశాంత్, పడాల గణేష్, గాజుల మధు, పద్మశాలి యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చింతకింది ప్రేమ్ కుమార్,ఉపాధ్యక్షులు బండి సురేష్, సహాయ కార్యదర్శి రాడం మహేందర్, కోశాధికారి రుద్ర విఘ్నేష్, కార్యవర్గ సభ్యులు గాజెంగి మనీష్, కస్తూరి కళాధర్, కటుకం శివకుమార్, బైరి ఆనంద్, బాసని రాజు దైవశెట్టిలు అల్లే లక్ష్మీనారాయణ, వంగరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంగెం గ్రామంలో మట్టికి టెండర్..?

### రూ. 20 లక్షలకు దక్కించుకున్న వ్యక్తి

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని సంగెం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ శివారులోని మోరం మట్టి అమ్ముకునేందుకు టెండర్ దక్కించుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రూ.20 లక్షలు పెట్టి ఆ మట్టి తరలించేందుకు టెండర్ దక్కించుకున్నట్లు వినికిడి. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరా ఇండ్లు నిర్మించుకోవాలని తెలపడంతో మట్టికి తీవ్ర కొరత ఉండడం దాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు ఈ మట్టిని తరలించేందుకు వ్యూహం రచించారు. దీనిలో బాగా గ్రామ అభివృద్ధి కమిటీ ఇట్టి మొరం మట్టిని తరలించేందుకు టెండర్ ప్రక్రియ మొదలుపెట్టినట్లు తెలుస్తుంది.

## విద్యార్థులకు షూస్ పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్లలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోరుట్ల ఉపాధ్యాయులు జోగన్పల్లి కృష్ణమోహన్ రావు పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి ఆరవ తరగతి విద్యార్థులకు పదివేల రూపాయలు విలువైన బూట్లు షాక్స్ (షూస్ ,షాక్స్)లను అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు ఏ. శ్రీనివాస్, ఉపాధ్యాయులు మోహన్ ప్రసాద్ , బి.కిషన్, శాస్త్రి , భూమేశ్వర్ , భాను ,కృష్ణరాజన్ , కృష్ణమాచారి, అశోక్ , సైపోద్దీన్ శంకరయ్య, జమున , శాంత కుమారి ,ప్రవీణ్ ,శేఖర్, గంగనర్సయ్య లు కృష్ణమోహన్ ను అభినందించారు.

## ముందస్తు వినాయక నిమజ్జన ప్రదేశాలను పరిశీలన

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల లో జరగబోయే వినాయక నిమజ్జనం ఏర్పాట్ల కోసం బతుకమ్మవాగును కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ శుక్రవారం పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా పట్టణం లోని బతుకమ్మవాగు, రామాలయంవాగు, ఎకిన్ పూర్ వాగులో విద్యుత్ దీపాలు, బారి గేట్లు, రోడ్డు మరమత్తు, తాగునీటి వసతి, ఇతర నిమజ్జన పనులపై రివ్యూ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఈఈ సురేష్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## మార్వాడీల వ్యాపారాలపై చర్యలు తీసుకోవాలంటూ తాసిల్దార్‌కి వినతిపత్రం

*ఎల్లారెడ్డి పేట ,ఆగష్టు 22 ప్రభాత వార్త*

ఓయూ జేఏసీ పిలుపు మేరకు "మార్వాడి హటావో తెలంగాణ బచావ్" కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల వ్యాపారవేత్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం వద్ద ఫ్లెక్సీలు ప్రదర్శించి కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం తాసిల్దార్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు.వ్యాపారవేత్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మార్వాడీలు వివిధ రంగాల్లో వ్యాపారాలు చేపట్టి స్థానిక వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారం, వెండి, రాగి,



ఇత్తడి, ఇనుము, ఫర్నిచర్, ఎలక్ట్రానికల్ వస్తువులు తదితర రంగాల్లో నాణ్యత లేని డూప్లికేట్ వస్తువులు సరఫరా చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని మార్వాడీల వ్యాపారాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తెలంగాణ వ్యాపారులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని పలువురు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు

## కో...అంటే కోటి

### కోఆర్డినేషన్‌లో వారికి లేరు సాటి
### సివిల్ సప్లయ్ అధికారుల దోబూచులాట

*కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:*

కో అంటే కోట్లు వచ్చి పడతాయి. ధాన్యం సేకరణ సంచులు అమ్ముకున్న ...అందులో ధాన్యం, ఆపై బియ్యం అమ్ముకున్న.... వాటిని వండే గ్యాస్ సిలిండర్ లను అమ్ముకున్న అడిగేవారు లేరు.అడ్డు చెప్పేవారు అంతకన్నా లేరు.అక్రమార్కుల నుండి వసూల్ చేసే రూపాయిలో అర్ధ రూపాయి పైఅధికారులకు పంపితే చాలు ఎంతటి విషయమైన అడిగే దిక్కుండదు.వంతులు పెట్టుకొని వాటాలు పంచుకుంటూ సమాచారం అడిగిన వారిని ముప్పుతిప్పలు పెడుతున్న సివిల్ సప్లై అధికారుల తీరుపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం....

### గాడి తప్పిన పాలన:

రైతుల నుంచి ధాన్యం సేకరణ,మిల్లులకు కేటాయింపు, రవాణా, తిరిగి ప్రజాపంపిని వ్యవస్థ ద్వారా ప్రజలకు తిరిగి అందించే పనులన్నీ జిల్లా పౌరసరఫరాల శాఖ పరిధిలో ఉంటుంది...అందులో ప్రధానంగా ప్రజాపంపిని వ్యవస్థ ద్వారా బియ్యం పంపిణీ, నిత్యవసర వస్తువుల తనిఖీ,ఆహార వస్తువుల ధరల నియంత్రణ,నాణ్యత అన్నీ పౌరసరఫరా శాఖ అధికారి పరిధిలోకి వస్తుంది.నిత్యావసరాలైనా గ్యాస్,పెట్రోల్ పంపులు వంటివాటిని కూడా తనిఖీలు చేసి బాధ్యతగా ప్రజలకు అందేలా చేయాలి.అయితే అధికారం ఉందని అధికారులు అందినకాడికి దోచుకోవడం తప్ప జవాబుదారీగా పనిచేయడం లేదు.గృహ అవసరాల కోసం వినియోగించే గ్యాస్ పక్కదారి పడితే కేసులు నమోదు చేసిన అధికారులు ఆ సిలిండర్ లను అమ్ముకోవడం విచిత్రంగా అనిపించక మానదు.అడిగేవారు లేరని, అమ్ముకున్న అధికారులు లెక్కలు అడిగితే మాత్రం వివరాలు ఇవ్వకుండా ఉద్యోగం కోసం కుటుంబాన్ని త్యాగం చేస్తున్నామని వీర లెవెల్లో ముచ్చట్లు చెప్పడం శాఖ ఉన్నతాధికారికి చెల్లింది.ఇదిలావుంటే గేదె గట్టున మేస్తే దూడ చేనులో మేసినట్టు సిబ్బంది కూడా పాపం ఉన్నతాధికారి అడుగులకు మడుగులోత్తడం తప్ప వివరాలు ఇవ్వడం లేదు.ఇచ్చిన అరకొర సమాచారంలో బొక్కలు తప్ప, లెక్కలు లేవు.సీజ్ చేసిన సిలెండర్ల లెక్క చెప్పమంటే సమాచారం ఇవ్వడానికి మూడు రోజులు పట్టిన శాఖ ఉద్యోగినికి ఆన్లైన్ లో మాత్రం అప్డేట్ ఉంటున్న విషయం విచిత్రమే.....

### సిబ్బంది లేరట....డిప్యూటేషన్ లదే పెత్తనం:

శాఖ వివరాలు,ఉద్యోగుల విధివిధానాల(జాబ్ చార్ట్ )గురించి అడిగితే త్యాగం చేస్తున్నామని చెప్పుకునే అధికారి సిబ్బంది లేరని మా శాఖలో పనిచేసేవారంత రెవెన్యూ శాఖ నుండి డిప్యూటేషన్ మీద వచ్చారని.అన్ని వాళ్ళే చూసుకుంటారని అడిగిన ప్రశ్నలకు సమాధానం దాటవేయడం తప్ప మరొకటి లేదు.అసలు వివరాలన్నీ రెవెన్యూ నుండి వచ్చినవారు దగ్గరే ఉంటాయని వాళ్ళంతా జేసీ,అడిషనల్ కలెక్టర్ చెప్పుచేతల్లో ఉంటారని తనకు ఏం తెలియదని దాటవేయడం కొసమెరుపు.చిన్నాచితక వ్యాపారం చేసుకునే పేదవారు తెలిసి తెలియక గృహ వినియోగ గ్యాస్ ను,వేరే అవసరాలకు వాడితే కేసులు చేసిన అధికారులు. వాటిని అమ్ముకున్న విషయం బయటపడకుండా పైఅధికారుల పైకి నెట్టడం కరీంనగర్ జిల్లా సివిల్ సప్లై అధికారులకు మాత్రమే సాధ్యం.తప్పులన్నీ చేస్తూ ఉన్నతాధికారుల పైకి నెట్టుతున్న సిబ్బంది పనితీరుపై జిల్లా బాస్ దృష్టి సారిస్తే తప్ప అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేదు.

## సి,సి రోడ్డు ప్రారంభం

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామంలోని కేజీబీవీ పాఠశాల వద్ద సిసి రోడ్డును ప్రారంభించి,మండేపల్లి గ్రామంలో 5 లక్షల రూపాయలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి లు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధికి పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదలకు అండగా నిలిచి ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు స్వరూప తిరుపతి



రెడ్డి,ఎంపీడీవో లక్ష్మీ మ్మనారాయణ,వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ టోనీ,నాయకులు లింగాల భూపతి,శ్రీకాంత్ గౌడ్, రమేష్,లక్ష్మీ మ్మరాజం,పెద్దూరి తిరుపతి,సత్తు శ్రీనివాస్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,ప్రతాపరెడ్డి బండి పరుశురాం,ప్రశాంత్,కిషన్ మహిపాల్,చందు, నాయకులు,అధికారులు

## ఆయా గ్రామాల్లో పనుల జాతర

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త..*

ప్రజా ప్రభుత్వం నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఆయా గ్రామాల్లో శుక్రవారం పనుల జాతర జరిగింది.ఆయా గ్రామాల్లో ఇటీవల పనులు చేపట్టి పూర్తి చేసిన ప్రదేశాల వద్ద నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, మాజీ ఎంపిపి ఐలయ్య,ఆకుల సత్యం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



ప్రతి విద్యార్థి చదువుపై ఆసక్తి చూపేలా ఉపాధ్యాయులు పని చేయాలనీ మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నా రు.మండలములోని కంది కట్కూరు ప్రాథమిక పాఠశాలలోపఠనాసక్తిని పెంచే నా పుస్తకం... నా కథ రీడింగ్ క్యాంపెయిన్!!ప్రారంభించారు. పుస్తకాలను తమ సొంతంగా భావించేందుకు,సృజనాత్మకత పెంచేందుకు ఉపయోగమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి,అనువోజు రాజు,లక్ష్మి మ్మ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల ఆకస్మిక తనిఖీ..

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*



తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామంలోని కేజీబీవీ పాఠశాల ను జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి లు అకస్మిక తనిఖీ చేశారు.ఈ మేరకు స్టోర్ రూమ్,వంటగది,పాఠశాల పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. పాఠశాల ఆవరణాన్ని శుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని,వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,నాయకులు లింగాల భూపతి,శ్రీకాంత్ గౌడ్, రమేష్,లక్ష్మీ మ్మరాజం,పెద్దూరి తిరుపతి,సత్తు శ్రీనివాస్ రెడ్డి,ఎగుర్ల ప్రశాంత్,సత్యనారాయణ రెడ్డి,ప్రతాపరెడ్డి బండి పరుశురాం,ప్రశాంత్,కిషన్నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు




## గణపతి ఉత్సవాలు శాంతి యుతంగా నిర్వహించాలి

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



వినాయక ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించాలని సిరిసిల్ల రూరల్ సి ఐ మొగిలి పేర్కొన్నారు.జిల్లా ఎస్ పి మహేష్ బి గితే ఆదేశాల మేరకు మండల కేంద్రములో శుక్రవారం జరిగిన నవరాత్రి ఉత్సవ నిర్వాహకులతో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండప నిర్వాహకులు విద్యుత్ సరఫరా కోసం సంబంధిత అధికారుల అనుమతి పొందాలన్నారు. డిజే లు పూర్తిగా నిషేధమని సూచించారు. నిర్వాహకులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ అశోక్, ఏ ఎస్ ఐ బాల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, సత్యనారాయణ, కొమురయ్య, రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఆలయ పున:నిర్మాణం కోసం పూజలు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



రేపాకలో ఉన్న పురాతనమైన నర్సింహాస్వామి దేవాలయ పున:నిర్మాణం కోసం శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు.గత కొద్ది రోజుల క్రితం కూలిన పై కప్పును పూర్తిగా తొలగించి మళ్ళీ తాత్కాలిక నిర్మాణం చెప్పడతామని జిల్లా ఈ వో మారుతి రావు, అధికారులు జనార్ధన్ పేర్కొన్నారు. గుడికి తాత్కాలిక నిర్మాణం కోసం దాతలు ముందుకు రావాలని గ్రామ పెద్దలు కోరారు.ఈ కార్యక్రమంలో రేపాక మాజీ ఎంపీటీసీ సుమలత మల్లేశం, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, రొండ్ల రాంరెడ్డి, రాజా మధుసూదన్ రెడ్డి,రాజిరెడ్డి, నర్సా గౌడ్,శీలం శ్రీనివాస్, కడకుంట్ల రాజమల్లేశ్, కొంకటి యాదగిరి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాల పరామర్శ

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

మండలములోని వల్లంపట్ల, ఓబులాపూర్ లో ఇటీవల అనారోగ్యముతో మరణించిన కుటుంబాలను బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి శుక్రవారం పరామర్శించారు.వల్లంపట్లలో సంగెం దుర్గయ్య,ఓబులా పూర్ లో కుంటాల ప్రేమలత ,అవధూత రామవ్వ అకస్మాత్తుగా మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో బొల్లారం ప్రసన్న,పెంటల వేణు, ఎరుకల శ్రీనివాస్,వికృతి అభిలాష్, ఎరుకల రాకేష్, గుడెల్లి నరేష్,శ్రీనివాస్,కుంటల అంజయ్య,మంద శ్రీనివాస్, అలువాల శేఖర్,నక్క వేణు, గుండ అభిషేక్,బొయిని రంజిత్,కర్ల అరుణ్,రమేష్ ,నాయిని వెంకటేష్, జుట్టు ప్రశాంత్, మల్లమారి మహేందర్ పాల్గొన్నారు.

## పశువుల పాక ప్రారంభం

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా 80 వేల రూపాయలతో నిర్మించిన పశువుల పాకను జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని,ఎంపీడీవో లక్ష్మీ మ్మనారాయణ,వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,నాయకులు లింగాల భూపతి, శ్రీకాంత్ గౌడ్, రమేష్,లక్ష్మీ మ్మరాజం,పెద్దూరి తిరుపతి,సత్తు శ్రీనివాస్ రెడ్డి,ఎగురల ప్రశాంత్,సత్యనారాయణ రెడ్డి,ప్రతాపరెడ్డి బండి పరుశురాం,ప్రశాంత్,కిషన్ మహిపాల్,చందు,సెక్రెటరీ సమీర్,అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పల్లెల అభివృద్ధి ద్వారానే దేశ పురోగతి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, ప్రభాతవార్త :



పల్లెలు అభివృద్ధి పథంలో ముందడుగు వేసినప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. పనుల జాతర-2025 లో భాగంగా శుక్రవారం జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల, అప్పారావుపేట గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2,199 కోట్ల రూపాయల నిధులతో ఇందిరా మహిళా శక్తి - ఉపాధి భరోసా పథకాల క్రింద పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కాంపోస్ట్ గుంతలు, కోళ్ల ఫారాలు, పొలం బాటలు, నర్సరీలు, జలనిధి, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి ద్వారానే సామాజిక, ఆర్థిక ప్రగతి సాధ్యమని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ స్వరూప, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ, గోగురి మహిపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, గుజ్జుల సునీల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మ్యాకల మల్లేశం, కదారి మల్లేశం, మల్లా రెడ్డి, నోముల తిరుపతి రెడ్డి, అయిలయ్య, అజయ్, నర్సయ్య, అంజయ్య, శ్రవణ్, నాగార్జున, ప్రసాద్, రాజమల్లు, సత్యం, గోల్కొండ రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమియాముక్తభారత్ ఐఎంఏ లక్ష్యం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త




ఎనీమియా ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామాన్ని దత్తత తీసుకొని ఆవో గావ్ చెలె అనే నినాదంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంతర్గాంనందు బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు ప్రతి ఒక్కరూ ఆసుపత్రికి వెళ్లే అవసరం లేకుండా గ్రామానికే వచ్చి మందులు అందజేయడం జరుగుతుందని ఐఎంఏ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ హేమంత్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి తెలిపారు అనంతరం విద్యార్థులందరికి డిక్షనరీ అందజేశారు ఈ కార్యక్రమంలో ఐఎంఏ కోశాధికారి డాక్టర్ సుధీర్ డాక్టర్ నాగరాజు డాక్టర్ కనకదుర్గ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగు సత్తయ్య ఉపాధ్యాయులు మహిపాల్ రెడ్డి గ్రామస్తులు రవీందర్ రెడ్డి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## యూరియా పై రైతులు అపోహలు నమ్మి ఆందోళనకు గురికావద్దు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల జిల్లాలో వానాకాలం 2025 కు గాను జిల్లాలో శుక్రవారం వరకు 5,53,890 బస్తాల యూరియాను రైతులకు పంపిణీ చేసినట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి భాస్కర్ తెలిపారు ప్రస్తుతం 13,703 బస్తాల యూరియా నిల్వ ఉందన్నారు యూరియా పంపిణీ విషయంలో కొందరు కావాలనే కొరత ఉందని అపోహలు సృష్టిస్తున్నారని మా దృష్టికి వచ్చింది అని రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని సరిపడా యూరియా అన్ని మండలాల్లో అందుబాటులో ఉందన్నారు రైతులు అపోహలు నమ్మి ఆందోళన గురికా వద్దని జిల్లా వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## నాచుపల్లిలో పనుల జాతర-2025కు శ్రీకారం

కొడిమ్యాల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పనుల జాతర-2025 కార్యక్రమాన్ని కొడిమ్యాల మండల నాచుపల్లి గ్రామంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి ఎడ్ల శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దఎత్తున పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. పనుల జాతరలో భాగంగా గ్రామ స్థాయిలో పశువుల పాకలు, పొలం బాటలు, కాంపోస్ట్ గుంతలు, నర్సరీలు, పంచాయతీ భవనాలు వంటి పలు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి అంజయ్య గౌడ్, సీనియర్ నాయకులు అంబటి తిరుమలేశ్, అంతడుపుల జలంధర్, చిర్ర చింటూ, బొడ్డెల్లి భరత్, సాయిలు, అశోక్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలను విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము

### పట్టణ సీఐ ఈ కరుణాకర్

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

గణేష్ ఉత్సవాల నేపథ్యంలో జగిత్యాల పట్టణానికి చెందిన 27 మందిని అర్బన్ తహసిల్దార్ రామ్మోహన్ ముందు బైండోవర్ చేసినట్లు పట్టణ సీఐ ఈ కరుణాకర్ తెలిపారు. 10 మంది డీజే నిర్వాహకులు, పదిమంది సమస్యలు సూచించేవారు, ఏడుగురు రౌడీషీటర్లను తహసిల్దార్ ముందు హాజరు పరిచారు నిబంధనలు అతిక్రమించి శాంతి భద్రతలను విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కరుణాకర్ తెలిపారు.

## విశ్వ బ్రాహ్మణ కర్ర పని సంఘం అధ్యక్షుడికి సన్మానం

కొడిమ్యాల, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల విశ్వ బ్రాహ్మణ కర్ర పని సంఘం నూతన అధ్యక్షుడిగా హిమ్మత్ రావుపేట గ్రామానికి చెందిన పొనుగంటి ఆంజనేయులు ఎన్నికైన సందర్భంగా హిమ్మత్రావుపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం కొత్త అధ్యక్షుడు కృషి చేయాలని ఆకాంక్షి ంచారు. తిరుమలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, ఆకునూరి మల్లయ్య, ఆరే లింగయ్య, పదగల దేవయ్య, పిసర చరణ్ రావు, కముటం సాగర్, విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులు చంద్ర గిరి, మేడ్చల స్వామి, జలంధర్, రాజేశం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన శివాయ యువసేన సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల శివాయ యువ సేవ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని వారి నివాసం లో కలిసి 23వ తేదీ శనివారం గణేష్ ఆగమన్ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వాన

# జగిత్యాల వార్త

## శ్రీ లోకమాత పోచమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాలా జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణం శ్రీ లోకమాత పోచమ్మ తల్లి దేవాలయ 63వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జగిత్యాల ప్రాంతంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన దేవాలయం లోకమాత పోచమ్మ దేవాలయం అని జగిత్యాల జిల్లా ప్రజలందరు సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరికి ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్ లలిత మునీందర్, గాజుల రాజేందర్, రేపల్లె హరికృష్ణ, పాంపట్టి రవీందర్, రాజగోపాల్ చారి, నాయకులు ఒరుగంటి నగేష్, నరేష్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.

## ఆలయాలకు శ్రావణ శుక్రవారం శోభ ఘనంగా లలితా మాత ఆలయం లో కుంకుమ పూజలు

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త



జగిత్యాల మండలం రూరల్ పొలాసలో 108 శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి పూజలు చేసి ఒడిబియ్యం సమర్పించారు శ్రీ లలితామాత ఆలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసహస్ర నామ పారాయణం గావించి శ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు భక్తుల భజనలతో ఆలయం లలితామాతనామ స్మరణతో మారుమ్రోగింది. లలితమాత ఆలయానికి పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు రావడంతో ఆలయం కిక్కిరిసిపోయిందిఅనంతరం ఆలయంలో అన్నదానం నిర్వహించారు

## ఘనంగా లోకమాత పోచమ్మ దేవాలయంలో కుంకుమ పూజలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పురాణిపేట శ్రీ లోకమాత పోచమ్మ తల్లి దేవాలయ 63వ వార్షికోత్సవములో భాగముగా శుక్రవారం కుంకుమ అర్చన, అన్నదాన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా తాజా మాజీ జెడ్పి చైర్మన్ దావా వసంత సురేష్ , తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అడువాలా జ్యోతి లక్ష్మణ్ , మాజీ మున్సిపల్ చైర్మన్లు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, గిరి నాగభూషణం గార్లు ముఖ్య అతిథులుగా హాజరు కాగా ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం తెలిపి విశేష పూజలు నిర్వహించారు . ఈ సందర్భముగా ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులను అమ్మవారి శేష వస్త్రంతో సన్మానించి అమ్మవారి ప్రసాదము అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ లోకమాత పోచమ్మ తల్లి ఆశీస్సులతో జగిత్యాల పట్టణ ప్రజలు అందరు శుభిక్షముగా ఉండాలని వారు ఆకాంక్షి ంచారు. ఇట్టి కార్యక్రమములో మాజీ కౌన్సిలర్ ములస్తం లలిత మునిందర్, ఆలయ కమిటి అధ్యక్షులు గాజుల రాజేందర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు ఉన్నారు.

# అంగన్వాడిల్లో అన్ని సేవలు ప్రభుత్వ ఉచిత వైద్య సేవలు వినియోగించుకోవాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు అన్ని సేవలు అందిస్తు న్నామని, తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి ఇక్కడ సేవలు పరిశీలించి తమ పిల్లల్ని చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ లో ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య మాత్రమే కాకుండా పిల్లల సంపూర్ణ ఆరోగ్యం పై దృష్టి ఉంటుందని తెలిపారు. అంగన్వాడి, ఆరోగ్యశాఖ సమన్వయంతో పిల్లల బరువు, ఎత్తు, లోప పోషణ వంటివి తరచుగా పరిశీలిస్తారని తెలిపారు. దీనివల్ల పిల్లల్లో ఏమైనా లోపాలు ఉన్నా, ఎదుగుదలలో తేడాలు గమనించిన ముందే అప్రమత్తం చేస్తారని అన్నారు. ప్రతి పిల్లవాడికి రికార్డు నమోదు చేస్తారని తెలిపారు. పిల్లల్లో లోపాలు గుర్తిస్తే పరిష్కరించేందుకు వివిధ ఆస్పత్రులకు రిఫర్ చేస్తారని తెలిపారు. పుట్టిన పిల్లల నుండి ఆరు సంవత్సరాల వరకు వయసు ను బట్టి వారి ప్రవర్తన, ఎదుగుదలలో మార్పులు ఉండాలని, వాటిని అంగ న్వాడీ ఆరోగ్య సిబ్బంది గమనిస్తా రని, తద్వారా శిశువు ఆరోగ్యాన్ని అంచనా వేస్తారని తెలిపారు. ఇవన్నీ ప్రైవేట్ పాఠశాలలో ఉండవని తెలిపారు. అందువల్ల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేయించాలని సూచించారు. జిల్లాలోని ప్రభు త్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నా మని, బీపీ, షుగర్ వ్యాది గ్రస్తులకు కావలసిన అన్ని మందులు అందు బాటులో ఉంచుతున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళ ఉచిత వైద్యపరీక్షలు చేయించు కొనిమహిళలంతా ఆరోగ్యంగా ఉండాలని సూచిం చారు. మహిళలు తమ సమస్యలు శుక్రవా రం సభలో తెలియజేయవచ్చని, అధికారులు పరిష్కా రం చూపుతారని అన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన నిర్వహించారు.



### అంగన్వాడి కేంద్రం సందర్శన:

దుర్శేడు అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. పూర్వ ప్రాథమిక విద్య నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటిం చారు. వారందరికీ రోజువారీగా అందించే భోజనా న్ని స్వయంగా వడ్డించారు. సిలబస్ ప్రకారం పూర్వ ప్రాథమిక విద్య బోధించాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు. క్రమం తప్పకుండా పిల్లల బరువుఎత్తు కొలవాలని అన్నారు.



### ప్రభుత్వ పాఠశాల సందర్శన:

దుర్శేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశా లలోని తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లా డారు. వారితో ఇంగ్లీష్ పాఠం చదివించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజ రయ్యేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించా రు. తల్లిదండ్రుల సమావేశాలు తరచుగా నిర్వహి స్తూ పిల్లల ప్రగతిని వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సిడిపిఓ సబితా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరచారి జన్మదిన వేడుకలు

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు మండల కేంద్రంలో పల్లె మీద బస్టాండ్ వద్ద శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు,గంగిపల్లి తాజా మాజీ ఎంపిటిసి రంగు భాస్కరాచారి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ రంగు శ్రీనివాస్, మండల నాయకులు బి .శ్రీనివాస్ , అర్. ప్రవీణ్, రమేష్ పటేల్ ,మండల నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయ కేంద్రం తనిఖీ

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**



దుర్శేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోని ఎరువుల విక్రయ కేంద్రాన్ని, గోదామును కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. గోదాములో నిలువలను, విక్రయ కేంద్రం స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. రిజిస్టర్ లో రైతువారీగా అమ్మకాలు నమోదు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విస్తీర్ణం ఆధారంగా రైతులకు ఎరువులు పంపిణీ చేయాలని, ప్రతి ఏ.ఈ.ఓ తప్పనిసరిగా విక్రయాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించా రు. ప్రైవేటు డీలర్ల దగ్గర ఉన్న ఎరువుల నిల్వలను ఏ.ఈ.ఓలు పరిశీలించి రైతులకు ఇప్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, దుర్శేడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ తోట తిరుపతి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఏడిఏ రణధీర్, ఏంఏవోలు సత్యం, పైడితల్లి పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థినికి నాట్య భారతి జాతీయ అవార్డు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** సాంస్కృతిక కార్యక్రమాల పట్ల విద్యార్థులకు విస్తృతంగా అవగా హన ఉండాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో విద్యార్థినికి నాట్య భారతి జాతీయ అవార్డు రావడం పట్ల ఏర్పాటు చేసినటు వంటి ప్రత్యేక అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు వివిధ కళల పట్ల అవగాహన కల్పించాలని, వాటిలోని విషయాలను సమగ్రంగా తెలియపరిచినట్లైతే ఆసక్తి ప్రదర్శిస్తారని అభిప్రాయపడ్డారు. పాఠశాల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు విద్యతోపాటు పలు సంస్క ృతిక కార్యక్రమాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించడంతోపాటు వాటిలో పాల్గొనుటకై అనేక రకాలుగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల కాలంలో నిర్వహించినటువంటి నాట్య సింధూరం కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు పాఠశాలకు చెందినటువంటి శాన్విక సాయి ఐదవ తరగతి, నాట్య భారతి జాతీయ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏసీపీ విజయ్ కుమార్ ను కలిసిన యూత్ కాంగ్రెస్ నేతలు

**మానకొండూర్, ప్రభాతవార్త:**





కరీంనగర్ రూరల్ ఏసిపి జి. విజయ్ కుమార్ ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ ను తన కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం వాసు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాలపల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు గౌడ్, మానకొండూరు అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అరవింద్, మానకొండూరు మండలం ఉపాధ్యక్షుడు ముక్కెర సతీష్ కుమార్ , యువ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కవ్వంపల్లిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ రెండవ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం కరీంనగర్ లోని వాల్మీకి నగర్ తన నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి, కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ నేతలు పరామర్శించి సానుభూతి తెలిపారు. మృతుడి రాజేశం చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, మర్రి ఓదెలు, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వాల అంజిత్ రావు, గుజ్జ ప్రభాకర్, ప్రేమ్ కుమార్, మల్లేశం, బుర్ర శ్రీధర్ గౌడ్, మాసం రామకృష్ణ,రామగిరి సంతోష్, కొమురయ్య, ఎగేలపు శ్రీను, వెంకట రమణ, అజహార్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లిని పరామర్శించిన రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్ కుమార్

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం కరీంనగర్ వాల్మీకి నగర్ లోని తన నివాసంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ను, వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, అల్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముందుగా మృతి చెందిన రాజేశం చిత్రపటానికి రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నేతలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుధా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, డిటిసి పురుషోత్తం, మానకొండూరు మాజీ జెడ్పిటిసి కొండ్ర స్వరూప, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమం

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



మండలకేంద్రం కేశవపట్నం గ్రామంలోని శుక్రవారం పురాతన శివాలయం లో వైభవంగా ఆ స్వామివారికి ఆలయ పూజారి భంగి మఠం నాగయ్య గారు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల తో లక్ష బిల్వార్చన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ అర్చన పూజ మహోత్సవానికి గుడి పేట మహా గురుదేవ ధర్మపీఠం విశిష్ట గురువు శ్రీ శ్రీ శ్రీ సద్గురు ధర్మభూషణ్ మహాదేవ్ స్వామి వారు భక్తులకు ప్రవచనాలను బోధించారు. గ్రామ మహిళలు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బిల్వపత్రాలతో ఆలయానికి చేరుకుని స్వామివారికి అర్చనతో సమర్పించి కృతకృత్యు లయ్యారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు గుర్రం వాణి వెంకటేశ్వర్లు దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ మహోత్సవంలో వేద పండితుల రాఘవాచారి, చక్రపాణి వెంకటేశ్వర్లు, అభిషేక్, శివన్న, సంతోష్ ఆలయ వ్యవస్థాపకులు పాలడుగుల జగదీశ్వరయ్య కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు తనుకు ప్రభాకర్, ఓంకార్ సత్యనారాయణ, భూపతి నాగభూషణం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్,ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిల సమక్షంలో..

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా.. బిఆర్ఎస్ పార్టిలో చేరిక..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల ఎన్నికల గడువు సమీపిస్తున్న తరుణంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో గత నాలుగు రోజులుగా చేరికలు, కూడికల కార్యక్రమం ఇప్పటికే జోరందుకున్నాయి. మూడు రోజుల క్రితం బిజెపి సింగిల్ విండో అధ్యక్షులు, మరో మాజీ ఉప సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోగా, శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలానికి చెందిన ఐదుగురు మాజీ సర్పంచులు, ఇద్దరు సీనియర్ నాయకులు హైద్రాబాద్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటిఆర్), హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డిల సమక్షంలో గులాబి కండువా కప్పుకుని బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నిన్న, మొన్నటి వరకు గ్రామాలలో సర్పంచులుగా కొనసాగిన తనుగుల మాజీ గ్రామ సర్పంచ్ చిలుముల రామస్వామి, శంభునిపల్లి మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, పాపక్కపల్లి మాజీ సర్పంచ్ మహేందర్, శాయంపేట మాజీ సర్పంచ్ భద్రయ్య, నాగంపేట మాజీ సర్పంచ్ కృష్ణా ఒడ్డిలతో పాటు సీనియర్ నాయకులు రాచపల్లి సదానందం, జయిద శ్రీనివాస్‌లు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో గులాబి కండువా కప్పుకున్నారు. దీనితో ఒక్కసారిగా నియోజకవర్గంలో రాజకీయ వాతవారణం వేడెక్కిపోయింది.



బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నేరవేర్చక పోవడం మండలానికి, గ్రామాలకు ఇంత వరకు అభివృద్ధి నిధులు రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు వెల్లడించారు. 2001లో మలిదశ తెలంగాణ ఉద్యమం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసిఆర్) సారథ్యంలో ఉద్యమం ఊపందుకుని, 14 సంవత్సరాల వీరోచిత ప్రజాపోరాటాలతో తెలంగాణ సాధించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని, తెలంగాణ అబివృద్ధి చెందాలంటే తిరిగి కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలన్న సంకల్పంతో బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చినట్లు వారు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను నేరవేర్చకపోక, ఈ పార్టీలో ఉంటే తమ రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చినట్లు వారు వెల్లడించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నియోజక వర్గంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజలకు అండగా నిలుస్తున్నాడని వారు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి నేరవేర్చకపోవడంతో రైతులు, రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఆయన అన్నారు. నాడు కేసిఆర్ పాలనలో తెలంగాణ రామారాజ్యం నిడిచిందని, ఇప్పుడు తెలంగాణలో రాక్షసపాలన నడుస్తుందని కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. పది సంవత్సరాల కేసిఆర్ పాలనలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రంలో ప్రజ లందరూ తిరిగి కేసిఆర్ పాలన కోరు కుంటున్నారని, భవిష్యత్తులో ఆయన తిరిగి తప్పక ముఖ్యమంత్రి అవుతారని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత ఇతర పార్టీలకు వెళ్లిన నేతలంత తిరిగి సొంతగూటికి రావాలని వారి కోసం 24గంటలు తలుపులు తెరిచి ఉంటాయని, వారిని బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని కౌశిక్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్‌రావు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఇరుముల్ల సురేందర్‌రెడ్డి, తోట లక్ష్మణ్, సమ్మారావులతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా.. కాంగ్రెస్‌లో చేరిక

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
హుజురాబాద్ నియోజకవర్గంలో స్థానిక ఎన్నికలకు తారీఖులు ప్రకటించక ముందే చేరికలు, కూడికల కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఒక పక్క కాంగ్రెస్ పార్టీ, మరోపక్క బిఆర్ఎస్ పార్టీలలో నేతలు నచ్చిన పార్టీలలోకి వెళ్లి కండువాలు కప్పుకుంటున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సబ్బండ వర్గాల శ్రేయస్సుకు చేపడుతున్న కార్యక్రమాలకు, అభివృద్ధికి ఫిదా అయి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, శుక్రవారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ సమక్షంలో సింగాపూర్‌లోని ఆయన ఇంటిలో తనుగుల సింగిల్‌విండో చైర్మన్ పోల్సాని వెంకటేశ్వర్‌రావు (వెంకన్న), గౌతమి విద్యాసంస్థల అధినేత, బిజిగిరిషరీఫ్ మాజీ సర్పంచ్ కట్కూరి యుగేందర్‌రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. దీనితో ఒక్కసారిగా హుజురాబాద్ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలకు పచ్చజెండా ఊపినట్లయింది. రాజకీయంలో తలపండిన వెంటేశ్వర్‌రావు, యగేందర్‌రెడ్డిలు బిఆర్ఎస్ పార్టీ 2004 నుండి ఈటల రాజేందర్ వెంట ఉండి నడిచిన వారు ఒక్కసారిగా రాజీనామాకు తెరలేపి కాంగ్రెస్ పార్టీలో ఇరువురు



నేతలు చేరడం, నియోజకవర్గంలో చర్చానీయంశంగా మారింది. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, యుగేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్క టిగా పేద, బడుగు వర్గాలకు అందజేస్తుండడంతో చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులమై ప్రణవ్ నాయకత్వాన్ని మరింత బలపర్చేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు వెల్లడించారు. స్థానిక ఎన్నికలు కొద్ది రోజుల్లో జరుగుతుండడంతో ఈ ఇద్దరి నేతల రాజీనామా బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. మండలంలోని తనుగుల, బిజిగిరిషరిఫ్ గ్రామాల పరిధిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు వెన్ను, దన్నుగా నిలుస్తున్నాయని ఆరు సంక్షేమపథకాలతో పాటు గ్రామాలలో పది సంవత్సరాల తర్వాత గరిబోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు దర్శనమిస్తున్నాయని వారు అన్నారు. సహాకార సంఘాలకు కాలపరిమితి ముగిసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికి రెండు సార్లు సింగిల్ విండోల పాలకవర్గాల కాలపరిమితిని పొడగించిందని వెంకటేశ్వర్‌రావు హర్షం వ్యక్తం చేసారు. రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ సహాకారంతో ఒడితల ప్రణవ్ చేతుల మీదుగా హుజురాబాద్ నియోజక వర్గ అభివృద్ధి మరింత ముందుకు పోతుందని ఆయన నాయకత్వం ఈ నియోజకవర్గానికి అవసరమని, మాజీ సర్పంచ్, విద్యాసంస్థల అధినేత యుగేందర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మాజీ జెడ్పిటిసి తోట రాజేంద్ర ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గూడెపు సారంగపాణి, మాజీ సర్పంచులు సూరం పోశెట్టి, పర్శురాములు, సమ్మయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కందుగులలో పనుల జాతర

## పనులు ప్రారంభం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా శుక్రవారం హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో పనుల జాతర ప్రారంభమైంది. హుజురాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో పనుల జాతరలో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు కాబడిన పనులు పశువుల పాకలు, గొర్రెలు, మేకల షెడ్లు, కోళ్ల ఫామ్ లు, నాడెపు కంపోస్టులు, ఇంకుడు గుంతలు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు, ఎంపిడివో తూర్పాటి సునీత, ఎంపిఓ సతీష్ కుమార్, ఏఈ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కావ్య, ఉపాధి హామీ అధికారులు ఏపివో చంద్రశేఖర్, సాంకేతిక సహాయకులు రాజేందర్, రమ, పలువురు అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ వార్త

## అదుపు తప్పి లారీ బోల్తా

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
హుజురాబాద్ పట్టణంలోని కరీంనగర్ - వరంగల్ జాతీయ రహ దారిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మూలమలుపు వద్ద శుక్రవారం వేగంగా వస్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. భోపాల్ నుండి రాజమండ్రి కి వెళ్తున్న లారీ



కాలేజీ మూలమలుపు వద్ద అదుపు తప్పి కాలేజీ కాంపౌండ్ గోడను ఢీకొని బోల్తా పడింది. కాగా ఈ సంఘటనలో ఎవరికి గాయాలు కాలేదు. ఈ ప్రాంతంలో అనేకసార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. గతంలో వేగంగా వస్తున్న అనేక లారీలు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోడను ఢీ కొనడం జరిగింది. గతంలో కాలేజీ గదులను కూడా వేగంగా వచ్చిన లారీ ఢీకొన్న సంఘటన జరిగింది. ఈ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల వాహనదారులు వేగంగా రావడంతో మూలమలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి. అప్సర్ అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులను పెట్టాలని కోరుతున్నారు.

## రాయితీ పై రైతులకు వ్యవసాయ పరికరాలు

-- వ్యవసాయ అధికారి భూమి రెడ్డి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
వ్యవసాయ యాంత్రీకరణపై సబ్ మిషన్ పథకము కింద 2025-26 ఆర్థిక సంవత్సరములో రైతులకు రాయితీ పై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు అందించుటకు రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి చాడ భూమిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని సన్న, చిన్నకారు



వ్యవసాయ పనిముట్లు అందజేయడానికి ప్రభుత్వ సంకల్పించిందని అన్నారు. మహిళా రైతులకు, ఎస్సీ, ఎస్టీ, వర్గాల రైతులకు 50 శాతం సబ్సిడి, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడి పై వ్యవసాయ పనిముట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. హుజురాబాద్ మండలంకు బ్యాటరి పంపులు-170, స్ప్రేయర్లు-30, రోటవెటర్లు-12, డిస్క్, ప్లవ్, కేజీవీల్స్ -15, పవర్ విడర్-1, పవర్ టిల్లర్-2, బ్రెష్ కట్టర్-3, గడ్డి చుట్టే యంత్రము-1 కేటాయించారని, ఆసక్తి, అర్హత గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుతో ఫోటో, కొత్త పట్టాదారు పాస్ పుస్తకము జిరాక్స్, ఆధార్ జిరాక్స్, ట్రాక్టర్ తో పని చేయు యంత్రాలకు ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ పత్రాలు జత చేసి హుజురాబాద్ లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సెప్టెంబర్ 5 వ తేదిలోపు అందజేయాలని ఆయన అన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన తహాశీల్దార్

-- స్వాగతం పలికిన సిబ్బంది...

**వీణవంక, ప్రభాత వార్త:**
నూతన తహాశీల్దార్ గా జోగినపల్లి అనుపమ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహాశీల్దార్ అంబటి రజిత కరీంనగర్ జిల్లా లోని గంగాధర



మండలానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన గంగాధర నుండి వీణవంక కు బదిలీ అయ్యారు. కాగా బాధ్యతలు స్వీకరించిన తహాశీల్దార్ అనుపమను డిప్యూటి తహాశీల్దార్ నిజాముద్దీన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవి, నర్సయ్య లతో పాటు సిబ్బంది పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

# ప్రజాప్రభుత్వంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు

ప్రణాళిక బద్ధంగా జూలపల్లి మండల అభివృద్ధి

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను, జూల పల్లి మండలం కోనరావుపేట గ్రామంలో కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను శుక్రవారం రోజున స్థానిక నాయకులు,అధికారులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి పేదలందరు కూడా ఇల్లు కట్టుకోవాలని ఎదురు చూస్తున్న తరుణంలో ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మాట ఇచ్చి ఇచ్చిన మాట తప్పకుండా అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుంది. జూలపల్లి మండలంలో 345 ఇండ్లు మంజూరు చేయగా 303 ఇండ్లకు ముగ్గులు పోయడం జరిగింది.169 ఇండ్లు నిర్మాణం దశలో ఉన్నాయి. మిగితా ఇండ్లు ప్రారంభ దశలో ఉన్నాయి. కోనరావుపేట పేట గ్రామంలో మూడు ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ప్రజా ప్రభుత్వం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మాట ఇచ్చి ఇచ్చిన మాట తప్పకుండా కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేది



కాంగ్రెస్‌పార్టీ అనే విధంగా పెద్దపల్లి నియోజక వర్గంలో 3500 ఇండ్లు ఇస్తే ఈరోజు వరకు 2800 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. అతి త్వరలోనే మిగితా 700 ఇండ్లను వారం రోజుల్లో మంజూరు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.అలాగే ఈ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక సుమారు 10 సంక్షేమ పథకాలు ప్రజలకు అందు తున్నాయి అన్నారు. గత బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు10 సంవత్సరాలు విచ్చలవిడిగా కరెంటు బిల్లులు వెయ్యడంతో పాటు నిరుపేదలు బిల్లులు కట్టకుంటే వారు మీద కూడా కేసులు చేయడం జరిగిందని అన్నారు. దళిత కాలనీలో బిల్లులు కట్టకుంటే జబర్దస్త్ గా కరెంటు వైర్లు తొలగించి కాలనీలనే చీకటిలో ఉంచారు అన్నారు. ఆరు నెలలు సంవత్సర మునకు ఒక్కసారి ఎసిడి అదనపు బిల్లులు వేసి ప్రజలను ఎంతో ఇబ్బంది పెట్టారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 200 యూనిట్ల ఉచిత కరెంటుతో ఏ గ్రామానికి వెళ్లిన సుమారు 95 గ్రామ ప్రజలకు కరెంటు బిల్లు రావడం లేదు అన్నారు.ఒక గుంట నుండి ఎన్న ఎకురాలైన సాగు చేసే ప్రతి రైతుకు ఎకరాకు ఆరు వేలు చొప్పున ఈ రాష్ట్రంలో 9,000 కోట్లు ప్రభుత్వం జమ చేసిందని అన్నారు. గత ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ప్రకటించి రైతులను మోసం చేసిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్వింటాలుకు 500 బోనస్ మాట తప్పకుండా ప్రతి రైతు ఖాతాలో పడ్డాయి అన్నారు. గత వేసవి పంటకు త్వరలో బోనస్ పడుతుంది అన్నారు. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించిన ఘనత తమాదేనని అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తుంది అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మించుకోవాలని మంజూరు కాని నిరుపేదలకు కూడా ఇల్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు.గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు రాక ప్రజలు ఇబ్బంది పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డులు అర్హులైన అందరికీ ఇవ్వడం జరిగింది అన్నారు.సంవత్సర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధితో ముందుకు పోతున్న గ్రామాల ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లు నేను సూచించిన అభ్యర్థిని జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్ లలో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు ఎంపీడీఓ పద్మజ,పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు,ఎఈ నవ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరి వేణుగోపాల్ రావు,లోక జలపతి రెడ్డి,బొజ్జ శ్రీనివాస్,కొమ్ము పోచాలు, పొట్యాల శంకర్,సిరికొండ కొమురయ్య,ఈర్ల స్వామి,తొంటి మధుకర్,దండే వెంకటేశం, ఒరుగంటి రవీందర్ రావు, బండి స్వామి, కందుకూరు అంజయ్య, సంతోష్,దేవందర్ రెడ్డి, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## సిపిఐ రాష్ట్ర మహాసభల్లో పెద్దపల్లి జిల్లా ప్రతినిధులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర నాలుగవ మహాసభల్లో పెద్దపల్లి జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారని సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజు పేర్కొన్నారు. శుక్రవారంతో సిపిఐ రాష్ట్ర మహాసభలు ముగిసాయని, మహాసభల అనంతరం మహాసభ లో చేసిన తీర్మానాల ప్రకారం ప్రజా పోరాటాలు, ఉద్యమాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల పై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మహాసభ లో పాల్గొన్న ప్రతి నిధులు తీర్మానం చేశారని ఆయన పేర్కొన్నారు. మహాసభ ఆవరణలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ప్రతి నిధి వర్గం నివాళులు అర్పించారని ఆయన పేర్కొన్నారు. ఈ మహాసభలో పాల్గొన్న వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్‌తో పాటు తదితరులున్నారు.

## జూలపల్లి మండల స్థాయి ఎస్ జి ఎఫ్ పోటీలను ప్రారంభించిన ఎంఈఓ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలకల్లు మండల కేంద్రంలో శుక్రవారం ఎస్ జి ఎఫ్ టోర్నమెంట్లో భాగంగా బాలికల అండర్ 14,అండర్ 17,ఇయర్స్ విభాగంలో వాలీబాల్,అథ్లెటిక్స్ కబడ్డీ పోటీలలో జూలపల్లి మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ ఎంపిక పోటీలను జూలపల్లి మండల విద్యాధికారి సరస్వతి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఆటలు అనేది క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఆరోగ్యంగా ఉండటానికి తోడ్పడుతుందని తెలిపారు.ఇక్కడ ఎంపికైన విద్యార్థులు సుల్తానాబాద్ జోనల్ లెవల్ లో జరిగే ఆటల పోటీలలో పాల్గొనడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జూలపల్లి లక్ష్మణ్, జడ్పీహెచ్ఎస్ తేలుకుంట ప్రధానోపాధ్యాయులు కే.రవీందర్,పెద్దపల్లి జిల్లా క్రీడాధికారి సురేష్,పెద్దపల్లి జిల్లా సెక్రటరీ దాసరి రమేష్,వ్యాయామ ఉపాధ్యాయులు మహేందర్, శ్రీనివాస్,కవిత,నాగరాజు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరసనలకు పిలుపునిస్తే అరెస్టులు చేయడం సరికాదు

బిజెపి రాష్ట్ర మహిళ మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రజా సమస్యలపై నిరసనలకు పిలుపునిస్తే అరెస్టులు చేయడం సరికాదని బిజెపి రాష్ట్ర మహిళ మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్ అన్నారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు హైదరాబాద్‌కు వెళ్తారని బిజెపి రాష్ట్ర మహిళ మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్‌ను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు నిరసనలకు పిలుపునిస్తే ముందస్తుగా అరెస్ట్ చేయడం అక్రమమని అన్నారు. అరెస్టులు చేసినంత మాత్రాన ప్రజలు చూస్తూ ఊరుకోరని, రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో జోడెడ్లలా అభివృద్ధి, సంక్షేమం

రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో జోడెడ్లలా అభివృద్ధి, సంక్షేమం సాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో రూ.55 లక్షలు, రాగినేడులో రూ.70 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పనులు ప్రారంభించారు. రెండు గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు బోనస్ చెల్లించామని, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తామని పేర్కొన్నారు. యాసంగిలో 9 రోజుల్లో రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా అందించి రికార్డు సృష్టించామని తెలిపారు. రైతులను రాజులను చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. అర్హులైన అందరికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు ఛైర్సీ, సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

## అనారోగ్యంతో మరణించిన ఎఎస్ఐ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ రామకృష్ణపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఎం.వెంకటరెడ్డి అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య శ్రీలతకి భద్రత ఎక్స్‌గ్రేషియా రూ.8లక్షల చెక్కును రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ తన కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన ఎఎస్ఐ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సిపి అడిగి తెలుసుకోవడంతోపాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసే విధంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, ఎఒ శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

జూలపల్లి,ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సచివాలయం ముట్టడి సందర్భంగా బిజెపి నాయకులను జూలపల్లి లో ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.అరెస్టు అయిన వారిలో భారతీయ జనత పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల మహేష్,సీనియర్ నాయకులు కూసుకుంట్ల రవీందర్ రెడ్డి,కంకణాల జ్యోతి బాస్, మల్లెత్తుల అంజి యాదవ్ ఉన్నారు .

## ఖురేషి మసీదులో రెండు సిసి కెమెరాలు అమర్చిన సిఐ రామకృష్ణ గౌడ్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకమని జమ్మికుంట పట్టణ సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ అన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఉత్తర్వుల మేరకు నేను సైతం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జమ్మికుంట పట్టణంలో గల ఖురేషి మసీదులో జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ రెండు సిసి కెమెరాలు అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేటి రోజులలో జరుగుతున్న నేరాలను అదుపు చేయడానికి తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా నేను సైతం కార్యక్రమంలో భాగంగా సిసి కెమెరాలు అమర్చడం జరిగిందని ఆయన తెలిపారు. నేరాలు జరిగినప్పుడు సిసి కెమెరాల సహాయంతో నేరస్తులను గుర్తించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్, ఎస్ఐ సతీష్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కులవృత్తులు, వ్యాపారుల ఉపాధి కరువు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:




తెలంగాణ రాష్ట్రంలో రాజస్థానీ రాష్ట్ర వ్యాపారుల వ్యాపారం తీరు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యాపారాలను తలపిస్తున్నాయని, పొట్టకూటి కోసం రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల నుండి వలస వచ్చిన వ్యాపారులు తెలంగాణ రాష్ట్రంలోని వ్యాపారుల, కార్మికుల పొట్టను కొడుతూ ఉపాధి లేకుండా చేస్తున్నారని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఇతర రాష్ట్రాల వ్యాపారుల నుండి స్థానిక వ్యాపారుల, కులవృత్తి కార్మికుల ఉపాధిని పరిరక్షించాలని జమ్మికుంట శ్రీ విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర సంఘ నాయకుల పిలుపు మేరకు శుక్రవారం ఇతర రాష్ట్రాల వ్యాపార విధానాలపై బందుకు పిలుపునిచ్చారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక సిఐ రామకృష్ణ గౌడ్, పోలీసులు విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ముందస్తు అరెస్టులో ఉమ్మడి సూరచారి, కైరోజు రాజమోళి చారి, దురిశెట్టి రాజు చారి, పోలోజు రవీంద్ర చారి, ఉమ్మడి రవీంద్ర చారి, కందారపు రాజేష్ చారి, కైరోజు సంపత్ చారి, ఉమ్మడి సంపత్ చారి, ఐలాపురం శ్రీనివాస్, శ్రీపెల్లి సదానంద చారి, ఉమ్మడి రాజయ్య చారి, చెల్లోజు సదానందం చారి, బండ్ల రమేష్ చారి, సజ్జనకు సమ్మయ్య చారి, సజ్జనపు వీరాచారి, క్రాంతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతరను ప్రారంభించిన మండల ప్రత్యేక అధికారి...

**వీణవంక, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వీణవంక మండలంలోని 26 గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో నిర్మించుకున్న



పశువుల పాక లను మండల ప్రత్యేకాధికారి సల్మాన్ రాజు, ఎంపిడిఓ మెరుగు శ్రీధర్ లు ప్రారంభించారు. అదే విధంగా గంగారం గ్రామములో ఎంపివో చెక్ డ్యామ్, మల్లన్న పల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో పశువుల పాకలకు ముగ్గులు పోశారు. మిగతా గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రత్యేకాధికారి, పంచాయతీ సెక్రటరీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ అధికారి గట్టు స్వామి, ఈసీ రాజ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ లు బిక్షపతి, సుమలత, పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9న మహా గర్జన విజయవంతం చేయాలి

మల్యాల, ప్రభాతవార్త

వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులు ఇతర ఆసరా చేయూత పెన్షన్ దారులకు అందిస్తున్న పెన్షన్ 2000 నుండి 4000 వరకు పెంచుతామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి అధికారంలోకి వచ్చి 20 నెలలు దాటిన ఇంతవరకు హామీలను నెరవేర్చ కుండా మోసం చేస్తున్నారని, ప్రభుత్వ తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాద్ పేరేడ్ గ్రౌండ్లో జరగబోయే మహా గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా ఇన్చార్జి కొమ్ము శేఖర్ కోరారు, శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు, ఈ సందర్భంగా మహాగర్జన విజయవంతానికి అడ్హక్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు, కార్యక్రమంలో జిల్లా నాయకులు ధూమాల గంగారం, బో నగిరి కిషన్, ముప్పారపు రామస్వామి గుడిసె రవి, మల్యాల ఈశ్వర్, బొల్లి కిషన్, నక్క రాజయ్య, కొత్తూరు దేవయ్య, మునుగురి అజయ్, ముప్పరపు అశోక్ బెజ్జంకి రవి ,తడగొండ రాజు, తదితరులు పాల్గొన్నారు

## కాట్న పల్లిలో అభివృద్ధి పనులకు భూమి పూజ

చొప్పదండి ప్రభాతవార్త,



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతరలో భాగంగా మండలంలోని కాట్నపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడివో వేణుగోపాల్ రావు, ఎంపివో రాజగోపాల్ రెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారి సతీష్, కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు మచ్చ శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, మాజీ సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, పలు కులసంఘాల పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ఐ కృష్ణకుమార్ ని సన్మానించిన ఎమ్మెల్యే సత్యం

**మల్యాల, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైన మల్యాల పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రుద్ర కృష్ణ కుమార్ నుచొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు, ఈ సందర్భంగా శుక్రవారం ఏ ఎస్ ఐ కృష్ణ కుమార్ ను ఎమ్మెల్యే శాలువతో



సత్కరించారు, కార్యక్రమంలో మల్యాల సిఐ నీలం రవి ,మల్యాల ఎస్ ఐ నరేష్ కుమార్ పాల్గొన్నారు

## క్షత్రియ సమాజ్ సంఘ అభివృద్ధికి కృషి చేస్తా.

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల సోమవంశ సహస్రార్జున క్షత్రియ సమాజ్ (పట్కారి) సంఘం ఇటీవల నూతన కార్యవర్గం ఎన్నికై ప్రమాణ స్వీకార కా ర్య క్ర మం




నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు దొండి నందులాల్, ప్రధాన కార్యదర్శి శికారి గోపికృష్ణ, కోశాధికారి జమన్ జ్యోతి రాజేంద్ర ప్రసాద్ కార్యవర్గ సభ్యులను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి క్షత్రియ సమాజ్ ఉన్నతికి తన పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం, న్యాయవాది బోయిని సత్యం, మహేష్, నాగరాజు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## అభివృద్ధి పనులను ప్రారంభించిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు, ఈ సందర్భంగా గొర్రె గుండం నూత్నన గా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, రాంపూర్ లో పల్లె దవాఖాన, నూకపల్లిలో అంగన్ వాడి సొంత భవనం లను ఎమ్మెల్యే సత్యం ప్రారంభించారు, అనంతరం గొర్రె గుండం, రాంపూర్ గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఎంపీ ఓ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి మార్కెట్ కమిటీ అధ్యక్షులు బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, ఆదిరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, శనిగరపు తిరుపతి, నేరెళ్ల సతీష్ రెడ్డి, తిరుపతిరెడ్డి, లక్ష్మణ్, శేఖర్, నక్క అని ల్, బండి రవి, జలంధర్ ,మిలిటరీ శీను,లక్ష్మణాచారి, గంగాధర్, సురేష్, హనుమంతు, స్వామి రెడ్డి, వీరబత్తిని పృథ్వి రాజ్ పాల్గొన్నారు

## 317 జీవో ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

మల్యాల, ప్రభాతవార్త



రాష్ట్రంలో 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య డిమాండ్ చేశారు, గురువారం మండలంలోని ముత్యంపేట, మానాల, మేడం పల్లి ,త క్కలపల్లి, లంబాడి పెల్లి ,ప్రభుత్వ పాఠశాలలో సంఘం సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు, 317 జీవో కారణంగా చాలామంది ఉద్యోగ, ఉపాధ్యాయులు జిల్లాలు మారి కుటుంబాలు వీడి దూర ప్రాంతాల్లో ఇబ్బందులు పడుతూ ఉద్యోగం చేస్తున్నారని వీరి ఆవేదనను అర్థం చేసుకుని ప్రభుత్వం సరైన ప్రణాళికను రూపొందించి వారిని సొంత జిల్లాలకు పంపాలని కోరారు ప్రస్తుతం చేపట్టిన ప్రమోషన్ లు పారదర్శకంగా నిబంధనలను కనుగున్నగా నిర్వహించాలని , పెండింగ్ డీఏ, డీఆర్సీ దసరా లోపు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష ,కార్యదర్శులు హరికృష్ణ ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## కొనసాగుతున్న 100 రోజుల కార్యక్రమం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల ప్రకారం పలువార్డులలో మురికి కాల్వలను శుభ్రం చేసి పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి



బ్లీచింగ్ స్ప్రే చేయడం జరిగింది. బస్టాండ్ దగ్గర గల పబ్లిక్ టాయిలెట్ ని సందర్శించి, రోడ్డు మీద ఏర్పడిన గుంతలను సిమెంట్ కంకరతో పూడ్చివేశారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్యపరంగా పేదలకు మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యం

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

– టియుడబ్ల్యూజె హెచ్143 ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

వేములవాడ, ప్రభాతవార్త.



వైద్యపరంగా పేదలకు మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదని అన్నారు. శుక్రవారం టియుడబ్ల్యూజె హెచ్ 143 ప్రెస్‌క్లబ్ మెడికవర్ సంయుక్త ఆధ్వర్యంలో వేములవాడలోని రెండవ బైపాస్ రోడ్డులోని మహాలింగేశ్వర గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెడికవర వైద్యులు డాక్టర్ అనీష్ పబ్బ, డాక్టర్ లోకేష్, డాక్టర్ రాకేష్, వైద్య సేవలు అందించారు. బిపి, షుగర్, ఈసిజి, టూడికో వంటి పరీక్షలు చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ టియుడబ్ల్యూజె హెచ్ 143 ప్రెస్‌క్లబ్, మెడికవర్ ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం పేద, మధ్య తరగతి వారికి లాభం చేకూర్చేలా పరీక్షలు నిర్వహించడం, వారి సేవా భావానికి అభినందనీయమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5లక్షల నుంచి 10లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజెహెచ్143 వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, కరీంనగర్ మార్కెటింగ్ హెడ్ శ్రీకాంత్, లక్ష్మీనారాయణ తదితరులున్నారు. మెడికవర్ వైద్య సిబ్బంది, వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి ఆయాచితుల జితేందర్ రావు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీ, కొత్వాల్ శ్రీనివాస్, కోశాధికారి కమలాకర్, సంఘ సభ్యులు ఓరగంటి విష్ణు దేవరాజు, వేణు, హరీష్, ప్రవీణ్ కుమార్, సంతోష్, పంపరి నాగరాజు, సంటి రాజేందర్ తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

ప్రభాతవార్త కోనరావుపేట



వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పనుల జాతరలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘం వారి ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం ఎగ్లాస్ పూర్ గ్రామంలో లబ్ధిదారులకు పాడి గేదెల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై గెదలను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు..గతంలో ప్రతి గ్రామంలో పశు సంపద ఉండేది కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా పశు సంపద తగ్గిపోతుందని అన్నారు.ప్రస్తుతం మారుమూల ప్రాంతాల్లో సైతం పాల ప్యాకెట్ల పై ప్రజలు ఆధారపడుతున్నారని అన్నారు...మన ప్రాంతంలో మంగళ్లపల్లి గ్రామం రకరకాల పూల పెంపకానికి ప్రసిద్ధి చెందిందని ఆలాగే ఎగ్లాస్ పూర్ గ్రామం కూడా పైలెట్ గ్రామంగా ఎంపిక చేసుకుని పాడి పరిశ్రమ ను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.మీరు ముందుకు వస్తే ప్రతి ఇంటికి ఒక గేదెను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేస్తామని తెలిపారు.ఇప్పుడు ఉన్న యూనిట్లకు అదనంగా మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.పాడి పరిశ్రమ తో పాటు చేపల,కోళ్ల పెంపుకం వైపు వెళ్లాలని అన్నారు.మన ప్రాంతంలో మిడ్ మానేరు,ఎగువ మానేరు, మల్కాపేట రిజర్వాయర్ వీటితోపాటు ప్రతి గ్రామంలో చెరువులు కుంటలు మత్స్య సంపద పెంపొందదానికి తోడ్పడుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చెప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇల్లుపేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు.గ్రామంలోని తాళ్లపల్లి కవిత, మంగలి రిబ్కా ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వ విప్ పరిశీలించారు.గతంలో ఇందిరమ్మ పేదలకు ఇళ్ళు ఇస్తే మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో మళ్ళీ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని తెలిపారు.. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లును కోలనూరు గోళ్లపల్లి లో గృహ ప్రవేశం జరిగిందన్నారు.పది సంవత్సరాలు ప్రజలు ఎదురు చూసిన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని,దేశంలో ఎక్కడ లేని విదంగా రాష్ట్రంలో సన్నం బియ్యం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ జిల్లా అధికారి రవీందర్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ జిల్లా అధికారి స్వప్న, ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, తాసిల్దార్ వరలక్ష్మి ౹ ఎంపీడీవో శంకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు,, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా, డిఏపీ కొరతతో రైతుల కష్టాలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త.



ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యూరియా, డిఏపీ అందుబాటులో లేక రైతులు కష్టాల్లో పడుతున్నారని విమర్శించారు.గత పది సంవత్సరాల ప్రభుత్వాలు రైతుల అవసరాలను పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ముందస్తు చర్యలు తీసుకోలేకపోయిందని ఆయన మండిపడ్డారు. రైతులకు ఎంత అవసరమో కేంద్రానికి నివేదిక పంపితే, కేంద్రం అంతే పరిమాణంలో పంపించేందుకు సిద్ధంగా ఉంటుందని చెప్పారు.ప్రస్తుతం రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నుల అవసరం ఉండగా, గత సంవత్సరం వచ్చిన రబి సీజన్ లో 12.47 లక్షల మెట్రిక్ టన్నులు అందాయని 2.67 లక్షల మిగులు యూరియా ఎక్కడికి పోయిందో, అది ఏ బ్లాక్ మార్కెట్‌కి తరలించబడిందో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.గత సీజన్‌లో కంటే 80–90 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా అవసరం అవుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా అంచనా వేయకపోవడమే రైతుల ఇబ్బందులకు కారణమని గోపి ఆరోపించారు..ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి సిరికొండ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి బర్కం వెంకటలక్ష్మి ౹ మరియు శీలం రాజు మరియు వివిధ మండలాల అధ్యక్షులు రేపాక రామచంద్రం మిర్యాల్కర్ బాలాజీ కోడె రమేష్ సొల్ల క్రాంతి కుమార్ మోకిలే విజయేందర్ బూరుగుపల్లి పరమేష్ బుర్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం రైతన్నల అవస్థలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

యూరియా కోసం గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలోని రైతులు అవస్థలు పడుతున్నారు. శుక్రవారం సహకార ప్రాథమిక వ్యవసాయ కేంద్రం వద్ద రైతులు మహిళలు ఆధార్ కార్డులతో కార్యాలయం ఎదుట బారులు తీరారు. సొసైటీకి వచ్చిన 322 బస్తాల యూరియాను రైతులకు పంపిణీ చేశారు. ఎలాంటి గొడవలు జరగకుండా తహసిల్దార్ మారుతి రెడ్డి, స్థానిక ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా బస్తాలను అందజేశారు. రైతులకు అవసరం మేర యూరియా అందక సింగిల్ విండో ముందు ఉదయం నుండి నిరీక్షి ంచవలసిన అవసరము ఏర్పడుతుందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడు యూరియా అందజేయాలని కోరారు. ఏడు లారీల యూరియా కొరకు డీడీలు చెల్లిస్తే ఇప్పటివరకు రెండు మార్లు సగం లారీ యూరియా మాత్రమే సరఫరా జరిగినట్లు సీఈవో రాజయ్య ఈ సందర్భంగా తెలిపారు.

## దైనందిన జీవనంలో ప్రతీ ఒక్కరికి క్రీడలు అవసరం

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.

దైనందిన జీవనంలో ప్రతీ ఒక్కరికి క్రీడలు అవసరమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని నాంపల్లిలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేములవాడ అర్బన్ మండల స్థాయి ఆటల పోటీల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో మంచి భవిష్యత్ ఉంటుందని, క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహద పడుతాయని అన్నారు. యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు సిఎం రూపొందించిన ప్రణాళికలను పోలీసు అధికారులు క్షేత్ర స్థాయిలో పక్కాగా అమలు చేయాలని అన్నారు. మన ప్రాంతం నుంచి 5గురు విద్యార్థులు క్రీడా పాఠశాలకు ఎంపికయ్యారని తెలిపారు. వేములవాడ ప్రాంతంలో మినీ స్టేడియం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, మర్రిపల్లి ప్రాంతంలో ఐదు ఎకరాల స్థలంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి జయంతి వేడుకలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని రెడ్డి సంఘం భవనంలో కొత్వాల్ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి 156 వ జయంతి వేడుకలు రెడ్డి సంఘం గ్రామ అధ్యక్షులు ఎడమల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం రాజ బహదూర్ వెంకటరామిరెడ్డి రెడ్డి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఫాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, జిల్లా రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు ఎగుమామిడి క్రిష్టా రెడ్డి,కోశాధికారి ఎడమల హనుమంత రెడ్డి,మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణ రెడ్డి,కోశాధికారి జయరాం రెడ్డి,మాజీ అధ్యక్షులు ఎడమల ప్రతాపరెడ్డి,దోర్నాల సంజీవరెడ్డి,సభ్యులు గంగ కిష్టారెడ్డి,ఆసాని లక్ష్మారెడ్డి,ఆసాని భాస్కర్ రెడ్డి,ఏరా శ్రీనివాస్ రెడ్డి,అంకిల్ల దుర్గా రెడ్డి,ఆసాని వెంకట్ రెడ్డి,తిరుపతి రెడ్డి,రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనుల జాతర

గంభీరావుపేట, ప్రభాతవార్త



:గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ద్వారా 25 లక్షల వ్యయంతో వాగు సమీపంలోని స్మశాన వాటికకు వెళ్లే రహదారిలో నిర్మించిన సిసి రోడ్డును వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ ప్రారంభోత్సవ చేశారు. అనంతరం పూర్తయిన నెవురి విమల పశువుల పాకకు రూ. 91 వేల ప్రొసీడింగును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేందర్ ఏపీఎం అరుణ, పిఆర్ ఏఈ వేణు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోటలింగం, ఎడబోయిన ప్రభాకర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్, కాంట్రాక్టర్ కోరి పెల్లి నారాయణరావు, నాంపల్లి లతోపాటు పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి చెరువు భూములను కాకర్లపల్లి దళితులకు పంచాలి

**సిపిఎం ఆధ్వర్యంలో పేదల పాదయాత్ర**

**మంథని రూరల్ , ప్రభాతవార్త:**




రెడ్డి చెరువు భూమిలను కాకర్లపల్లి దళితులకు పంచాలని సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాకర్లపల్లి గ్రామ దళితులు కమాన్పూర్ గ్రామస్తులు మంథని పాత పెట్రోల్ బంక్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి వై యాకయ్య మాట్లాడుతూ మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబాలకు గత 50 సంవత్సరాల క్రితం ప్రభుత్వం రెడ్డిచెరువు సీలింగ్ భూములను ఇచ్చి రెవెన్యూ రికార్డులో నమోదు చేసిందని కానీ భూములను చూపించలేదని ఇట్టి భూములను పంచి పట్టాలు చేయాలని దళితులు అనేక సంవత్సరాలుగా పోరాడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. భూమి యజమాని సీలింగ్ యాక్ట్ ప్రకారం భూములు ప్రభుత్వానికి ఇచ్చినప్పటికీ తప్పుడు డాక్యుమెంట్లతో కోర్టులో కేసులు వేస్తూ ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ దళితులను కోర్టు కేసుల పేరుతో బెదిరింపులకు గురి చేస్తున్నాడని విమర్శించారు దళితులపై సిపిఎం నాయకుల పైన ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తి లేదని ధజమెత్తారు దళితులకు రెడ్డి చెరువు భూములు దక్కేంతవరకు సిపిఎం కాకర్లపల్లి గ్రామ దళితుల పక్షాన న్యాయ పోరాటం చేస్తుందని అన్నారు అలాగే కమాన్పూర్ మండల కేంద్రంలోని పోచమ్మ కుంట ఆక్రమణకు గురవుతుందని చెరువు కింద వ్యవసాయం చేసుకుంటున్న రైతాంగానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు కుంట భూమిని కొందరు వ్యక్తులు కబ్జాచేసి అక్రమ పట్టాలు చేసుకుం టున్నారని అన్నారు. భావితరాల కోసం పోచమ్మ కుంటాను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు రెవెన్యూ అధికారులు స్పందించి పోచమ్మ కుంట ను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్,డి కొమరయ్య, సిపిఎం నాయకులు కుమార్, ఆర్ల సందీప్, గోరింకల సురేష్, మంథని లింగయ్య, అరవింద్, నక్క శేఖర్, వివేక్ తో పాటు కాకర్లపల్లి గ్రామ దళితులు కమాన్పూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

---

## మానవ అక్రమ రవాణా పై అవగాహన కలిగి ఉండాలి

**ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ మాథ్యూ**

**మంథని ,ప్రభాతవార్త :**

మానవ అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా నేషనల్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ మాథ్యూ అన్నారు. శుక్రవారం అమ్మ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మంథని పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల, ప్రభుత్వ బాలికల కళాశాల, ప్రభుత్వ గురుకుల బాలుర కళాశాల, కృష్ణవేణి హై స్కూల్ లలో మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతిరోజు 3,560 మంది అక్రమ రవాణాకు గురవుతున్నారని, పిల్లలు పెద్దలు మహిళలు తేడా లేకుండా మానవ అక్రమ రవాణా అన్ని ప్రాంతాల్లో జరుగుతుందని విద్యార్థి దశ నుండే మానవ అక్రమ రవాణా పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో చైల్డ్ లైన్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ 181, పోలీస్ 100 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు రెస్క్యూ ఫౌండేషన్ ఇండియా నేషనల్ కోఆర్డినేటర్ సుహాసిని, కౌన్సిలింగ్



సైకాలజిస్ట్ అమ్మ ఆనంద్ కుమార్, అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి జాన్ తిమోతి నాయకర్, గిరిజన గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, సాంఘిక సంక్షేమ గురుకుల (బాలుర) కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ వైస్ ప్రిన్సిపాల్ నవీన్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవి, ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, కృష్ణవేణి హై స్కూల్ కరస్పాండెంట్ జాఫర్, లెక్చరర్లు బోధన సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

---

## ఖమ్మంపల్లిలో డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదు

**-గ్రామంలో విస్తృతంగా పర్యటించిన వైద్యాధికారులు**

**-పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన**

**- మెడికల్ క్యాంప్ నిర్వహించి 12 మంది రక్తనమూనాల సేకరణ**

**-ఆందోళన చెందకుండా... అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీరాములు**

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అక్కపాక రాజేశ్వరికి డెంగ్యూ పాజిటివ్ వచ్చింది. దీంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ అన్నప్రసన్న కుమారి జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీరాములు, మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావును అప్రమత్తం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశాలతో వారు శుక్రవారం వైద్య సిబ్బందితో గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. డెంగ్యూ పాజిటివ్ వచ్చిన మహిళా ఇంటి చుట్టూ పక్కల పరిసరాల్లోని 100 ఇండ్లను సందర్శించి, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. 50 ఇండ్లలో పైరత్రం స్ప్రే చేయించారు.అనంతరం గ్రామంలో మెడికల్ క్యాంప్



నిర్వహించి, డెంగ్యూ, మలేరియాపై ఆర్‌డిటి కిట్ ద్వారా టెస్ట్‌లు చేశారు. 12 మంది నుంచి రక్తనమూనాలను సేకరించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీరాములు, మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ ప్రజలెవరూ కూడా ఆందోళన చెందవద్దని అన్నారు. జ్వరం వస్తే వైద్యులను సంప్రదించాలని సూచించారు. విష జ్వరాలు ప్రబలకుండా వైద్యశాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి లావణ్య, సూపర్ వైజర్స్ రమాదేవి, శ్రీనివాస్, ఎఎన్ఎంలు శృతి, దుర్గ,అల్లం సరిత,గ్రామపంచాయతీ సెక్రటరీ బద్రు, సిబ్బంది పాల్గొన్నారు.

---

## డిఎంఅండ్‌హెచ్‌ఓ తనిఖీలు

**గోదావరిఖని, ప్రభాతవార్త**



పెద్దపల్లి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ జి.అన్నప్రసన్న కుమారి రామగుండం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అటెండెన్స్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ తనిఖీ చేశారు. జ్వరం కేసుల నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించి నీటి గుంతలలో ఆయిల్ బాల్స్‌ను వేయాలని సూచించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు.

---

## డైరెక్టర్‌కు ఫిట్ కమిటీ సన్మానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



జిడికె 11వ గనిని శుక్రవారం సంస్థ డైరెక్టర్ డి.సత్యనారాయణ సందర్శించిన సందర్భంగా ఈ నెలాఖరున పదవీ విరమణ పొందుతున్న ఆయనకు ఎఐటియుసి ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఎఐటియుసి ఆర్జీ 1 జిఎం కమిటి మెంబర్ సిద్ధమల్ల రాజు, ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్‌లు డైరెక్టర్‌కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోశంకరయ్య, వెంకటేశ్వర్లు, పొన్నం రంజిత్, కండె కీర్తి శేఖర్, గోస్కుల శ్రీనివాస్, తిరుపతి, సురేష్, రాజేందర్, శ్రీ కాంత్, రమేశ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

---




## మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ కు బెయిల్ మంజూరు

**రామగిరి ప్రభాతవార్త:**



కమాన్ పూర్ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ కు హై కోర్టులో శుక్రవారం బెయిల్ మంజూరు అయ్యింది. ప్రేమ వివాహం విషయంలో నాగేపల్లికి చెందిన జంటను గతనెల పెద్దపల్లి తీసుకెళ్లడానికి పోలీసులు వచ్చారు .పెళ్ళైన జంటను రెండుసార్లు విడదీస్తే అమ్మాయి మళ్లీ అబ్బాయి దగ్గరికి వచ్చింది.ఈ విషయమై గ్రామస్తులకు పోలీసులకు మధ్య వాదన జరిగింది. దాంతో వారు అక్కడే ఉన్నటువంటి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ తో పాటు తాజామాజీ సర్పంచ్ కొండవెన ఓదెలు, బీఆరేస్ గ్రామశాఖ అధ్యక్షుడు గద్దల శంకర్ లపై కేసు నమోదు చేశారు.పూదరి సత్యనారాయణ గౌడ్ ను వెంటనే అదుపులోకి తీసుకుని ఉదయం గోదావరిఖని మెజిస్ట్రేట్ దగ్గర హాజరు పరచగా అదేరోజు బెయిల్ మంజూరు చేశారు.దాంతో జిల్లా కోర్టులో పోలీసులు బెయిల్ రద్దు కోసం పిటిషన్ వేయగా వారికి అనుకూలంగా తీర్పు రావడంతో సత్యనారాయణ గౌడ్ హైకోర్టును ఆశ్రయించాడు. హైకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. వివిధ కారణాలతో పలు మలుపులు తిరిగిన కేసుకు చివరకు హైకోర్టు లో పరిష్కారం దొరికింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం కొలనూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తోట చంద్రయ్య తండ్రి తోట లింగయ్య మరణించడంతో వారి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించిన పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి వారి వెంట బిజెపి పెద్దపల్లి జిల్లా నాయకులు పుల్లూరి పృథ్వీరాజ్, ఎలిగాడు మండల అధ్యక్షులు రంజిత్ రెడ్డి, బిక్షపతి ,మనోహర్, నారాయణస్వామి, చౌదరి మహేందర్, అశోక్ రావు ,మాజీ సర్పంచ్, రాజులయ్య, కొంగర అనిల్ తో పాటు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మిషన్లు అందజేత

**సుల్తానాబాద్, ప్రభాతవార్త**



సుల్తానాబాద్ ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రికి మండలంలోని సుద్దాల గ్రామ వాస్తవ్యుడు, వారాహి రెస్టారెంట్ అధినేత, కాంగ్రెస్ నాయకుడు గుజ్జ విజయ్ రావు కుమారుడు గుజ్జ హద్యుత్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పేషంట్ల సౌకర్యార్థం బీపీ మిషన్లు అందజేసారు. ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మెషిన్లు అందజేయడం పట్ల ఆస్పత్రి సూపరింటుండెంట్ డాక్టర్ రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మానసిక వికలాంగుల కేంద్రంలో అన్న దాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒజ్జ సతీష్ యాదవ్, సదయ్య, సంతోష్, కార్తీక్, అజయ్, సాయి, శివ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు పనుల జాతర దోహదం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు రెండవ విడత పనుల జాతర ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీడీవో సామ రాంరెడ్డి పేర్కొన్నారు. రెండో విడత పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండలంలోనీ గ్రామపంచాయతీలలో పనుల నిర్మాణం పూర్తయిన వాటిని శుక్రవారం డి ఆర్ డి ఓ జిల్లా ప్రత్యేక అధికారి ,ప్రజాప్రతినిధులు, ప్రత్యేక అధికారులతో కలిసి ప్రారంభించారు. గ్రామ సభలు నిర్వహించి పనుల జాతరలో మంజూరైన పనుల వివరాలను తెలిపారు. పనుల మంజూరు కోసం దరఖాస్తుల స్వీకరించారు. అనంతరం నూతనంగా నిర్మాణం చేపట్టే పనులకు భూమి పూజ చేశారు. ఉపాధి హామీ పథకంలో అత్యధిక రోజులు పనిచేసిన వారికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ భీమ



సంతోష్ మాట్లాడుతూ పనుల జాతర ద్వారా మౌళిక వసతులు కల్పనలు ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ జిల్లా ప్రత్యేక అధికారి వెంకటరమణ,ఎంపీవో పి.సురేష్ రెడ్డి, ఏపీవో యం. వేణు, సాంకేతిక సహాయకులు గోపి రాజేందర్, గంగదర్, పంచాయతీ కార్యదర్శులు,క్షేత్ర సహాయకులు, మేట్ లు, లబ్ది దారులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పెగడపల్లి, ప్రభాతవార్త:



అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం లింగాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులు, అంగన్వాడి కేంద్ర నూతన భవన నిర్మాణానికి భూమి పూజ, పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, విద్యుత్ ప్రమాదంతో మరణించిన వారికి ప్రభుత్వ సహాయం రూ. 5 లక్షల చెక్కుల పంపిణీ, ఐతుపల్లి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ భవనాన్ని ప్రారంభించారు. ప్రజా ప్రతినిధులు అధికారుల సమన్వయంతో పథకాల అమల్లో ముందున్నామన్నా రు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత, మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, ఆర్డీవో మధుసూదన్, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, మండల ప్రత్యేక అధికారి వేణుగోపాల్,, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి నరేష్, నాయకులు ఒరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, సంధి మల్లారెడ్డి, పూసాల శోభ తిరుపతి, సురకంటి సత్తిరెడ్డి, సింగసాని స్వామి, ఇస్లావత్ రవి నాయక్, తడగొండ రాజు, చెట్ల కిషన్, చాట్ల విజయభాస్కర్, రమేష్, కుంచే రాజేందర్, దీకొండ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తా

ధర్మపురి, ప్రభాతవార్త.

ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలోని రెండు వీధుల్లో నిర్మించిన సిసి రోడ్లను శుక్రవారం ఆయన ప్రారంభించారు. అలాగే రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గోవిందు పల్లె గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. తదుపరి ధర్మపురి మండలం నరసయ్య పల్లి గ్రామంలో రూ. 20 లక్షల బియ్యంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బుగ్గారం మండల సమస్యలకు పరిష్కారం చూపండి

బుగ్గారం ప్రభాతవార్త

22 మండలం పరిధిలోని పలు సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయాలని బుగ్గారం మండల బీజెపి అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ కోరారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి శ్రీధర్ బీజెపి నేతతో కొత్తగా తహసీల్దార్ భాధ్యత లను చేపట్టిన నేపథ్యంలో శాలువా తో సన్మానం చేసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ మండలంలో రైతులకు ఎరువుల సమస్య, ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, ్ల రోడ్డు నుంచి ఉన్న గుంతల సమస్యలను పరిష్కరించాలన్నారు. యశ్వంత రావు పేట శేకళ్ల కాలువలో పేరుకోపోయిన చెత్త ను తొలగించాలని, గంగాపూర్ యశ్వంత్ రావు పేట ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని, బుగ్గారం ఊర చెరువు మత్తడి నిర్మించాలని,



బుగ్గారం లో శాశ్వత ధాన్యం కొనుగోలు కేంద్రానికి భూమి కేటాయించాలని వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మందపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బండారి సత్తన్న, ఓబిసి మోర్చా అధ్యక్షులు గుంటి ఐలెన్, కప్పల మల్లేష్, సుంకం ప్రశాంత్, బూత్ అధ్యక్షులు వరకాపురం సతీష్, భారతపు గంగాధర్, విలాసాగరం పోచరాజు, నరేష్, లక్ష్మణ్ తోపాటు పలువురు ఉన్నారు.

## నిందితులను అరెస్టు చేయాలని ధర్నా

గొల్లపల్లి, ప్రభాతవార్త :

అకారణంగా ఇంటి పైకి వచ్చి దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలని బాధితులు,కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ముందు మెన్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. గత 15 రోజుల క్రితం మండల కేంద్రానికి చెందిన దండ్ల శ్రీను పై అదే కాలనీకి చెందిన నిందితులు ఇంటి పైకి వచ్చి దాడి చేసి చంపుతామని బెదిరించారు. ఫిర్యాదు చేసినా వారిని అరెస్టు చేయకపోవడంతో వారం క్రితం బాధితుల బంధువులు,కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. బాధితులకు న్యాయం చేస్తామని తెలుపడంతో ధర్నా విరమించారు. దాడి జరిగి 15 రోజులైనా నిందితులను అరెస్ట్ చేయకపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు మరోసారి శుక్రవారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. ఉన్నతాధికారులు ఆదేశించినా నిందితులను అరెస్టు చెయ్యటం లేదని బాధితులు వాపోయారు. నిందితులు అధికార పార్టీకి చెందిన వారు కావడంతో అరెస్టు చెయ్యకుండా స్థానిక నాయకులు అడ్డుకుంటున్నారని పోలీసులు వారికి వంత పాడుతున్నారని నిందితులను అరెస్టు చేసేంతవరకు కదిలేది లేదని భీష్మించుకు కుర్చుకున్నారు. ఘటన స్థలానికి ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి చేరుకుని నిందితులను అరెస్టు చేస్తామని బాధితులకు తెలపడంతో ధర్నా విరమించారు.



# ధర్మపురి వార్త

## రామాలయం లో సాముహిక వరలక్ష్మి వ్రతం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల కేంద్రంలో నీ శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ గొల్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మహిళలచే సాముహిక వరలక్షీ ్మ వ్రతం నిర్వహించారు. శ్రావణమాసంలో ప్రతి శుక్రవారం వరలక్షీ ్మ వ్రతం నుభక్తులు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొలిచే వారికి కొంగు బంగారంగా.. తమ కోరికలు తీర్చే ఇలవేల్పుగా మహాలక్షి ్మ అమ్మవారిని స్తుతిస్తూ విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. చివరి శుక్రవారం సందర్భంగా గొల్లపల్లి శ్రీ కళ్యాణ రామచంద్ర స్వామి ఆలయం లో సాముహిక వరలక్షీ ్మ వ్రతం నిర్వహించారు. అలాగే మండలంలోని వివిధ ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. వరలక్షి ్మ సిద్ధి ధాత్రి అవతారంలో ఉన్న అమ్మవారి ఆశీస్సుల తో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అందరూ ఆనందంగా ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు కుంభార్ కార్ అరుణ్, విశ్వహిందూ పరిషత్ గౌరవ అధ్యక్షులు తిరుణహరి సత్యనారాయణ, విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, బజరంగ్ దళ్ మండల్ కన్వీనర్ ఎనగందుల రమేష్, విశ్వ హిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు అంకం సతీష్, రాకేష్, మనిచరణ్, అజయ్, రాజు, సమాల అరుణ్, పాల్గొన్నారు

## మండలంలో మొదలైన పనుల జాతర కార్యక్రమం

ఎండపల్లి, ప్రభాతవార్త :



పలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి పనుల జాతర కార్యక్రమం కొనసాగింది, అలాగే పనుల ప్రారంభోత్సవం కొత్తగా చేపట్టే పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు, మండల ంలోని పడకల్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించి ,ప్రాథమిక పాఠశాల లో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం మల్టీపర్పస్ వర్కర్ల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్, ప్రధానోపాధ్యాయులు, రవికుమార్, సంతోష్, క్షేత్ర సహాయకులు, అశోక్, కరోబార్, స్వప్న, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో పనుల జాతర

ప్రభాతవార్త కొనరావుపేట

జాతీయ ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మామిడిపెల్లి గ్రామంలో 3 లక్షల తో కోళ్ల ఫారం షెడ్ నిర్మించారు శుక్రవారం పనుల జాతరలో భాగంగా ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రాజు ఏం సి డైరెక్టర్ మల్లారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో వివిధ రకాల పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో, కార్యదర్శి సతీష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# నగరంలో పోలీసు బలగాల కవాతు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కమిషనరేట్ పోలీసులు తెలంగాణలోని మేడ్చల్‌కు చెందిన 99వ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బెటాలియన్‌తో కలిసి, మతపరంగా సున్నితమైన ప్రాంతాల్లో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి గౌష్ ఆలం మాట్లాడుతూ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం ప్రధానంగా ప్రజలకు భరోసా కల్పించడం కోసమన్నారు. భవిష్యత్తులో శాంతి భద్రతలను పెంపొందించడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా చేసే అవాంఛనీయ సంఘటనలను నివారించడం సిబ్బందికి ఆ ప్రాంతాలపై అవగాహన పెంచడంకోసమేనని తెలిపారు. ఈ సందర్భంగా రాపిడ్ యాక్షన్ ఫోర్స్, పోలీస్ సిబ్బందితో కలిసి కమీషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్ నుండి కవాతు ప్రారంభమై బస్టాండ్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, కమాన్ , రూరల్ పోలీస్ స్టేషన్ చౌరస్తా, శాస్త్రి రోడ్, టవర్ సర్కిల్, రాజీవ్ చౌక్, గాంధీరోడ్డు, మంచిర్యాల చౌరస్తా, కోర్ట్ చౌరస్తా, తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు కొనసాగింది. చీబలగాలు గస్తీ నిర్వ హించడంతో పాటు బహిరంగ ప్రదేశాలను సందర్శించారని తెలిపారు. స్థానిక




పెద్దలు, శాంతి కమిటీ సభ్యులు, పౌర సమాజ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారు. భవిష్యత్తులో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎదుర్కోవడానికి మాక్ డ్రిల్స్ నిర్వహించారు. శాంతి భద్రతలను కాపాడటానికి ఈ కార్యక్రమం ఒక ముందస్తు చర్య అని కమీషనర్ వివరించారు. ఈ కార్యక్రమం వల్ల ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీసుల చిత్తశుద్ధిని, సన్నద్ధతను తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రభాతవార్త కొనరావుపేట :** వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. శుక్రవారంతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పనుల జాతరలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా షెడ్యూల్డ్ కులాల సహకార సంఘం వారి ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం ఎగ్లాస్ పూర్ గ్రామంలో లబ్దిదారులకు పాడి గేదెల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై గెదలను పంపిణీ చేశారు..ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు..గతంలో ప్రతి గ్రామంలో పశు సంపద ఉండేది కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా పశు సంపద తగ్గిపోతుందని అన్నారు.ప్రస్తుతం మారుమూల ప్రాంతాల్లో సైతం పాల ప్యాకెట్ల పై ప్రజలు ఆదరపడుతున్నారని అన్నారు...మన ప్రాంతంలో మంగళ్లపల్లి గ్రామం రకరకాల పూల పెంపకానికి ప్రసిద్ధి చెందిందని ఆలాగే ఎగ్లాస్ పూర్ గ్రామం కూడా పైలెట్ గ్రామంగా ఎంపిక చేసుకుని పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.మీరు ముందుకు వస్తే ప్రతి ఇంటికి ఒక గేదెను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందజేస్తామని తెలిపారు.ఇప్పుడు ఉన్న యూనిట్లకు అదనంగా మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.పాడి పరిశ్రమ తో పాటు చేపల,కోళ్ల పెంపుకం వైపు వెళ్లాలని అన్నారు.మన ప్రాంతంలో మిడ్ మానేరు,ఎగువ మానేరు, మల్కాపేట రిజర్వాయర్ వీటితోపాటు ప్రతి గ్రామంలో చెరువులు కుంటలు మత్స్య సంపద పెంపొందడానికి తోడ్పడుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం మత్స్యకారులకు ఉచిత చెప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇల్లుపేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు.గ్రామంలోని తాళ్లపల్లి కవిత, మంగలి రిబ్కా ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వ విప్ పరిశీలించారు.గతంలో ఇందిరమ్మ పేదలకు ఇళ్ళు ఇస్తే మల్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో మళ్ళీ పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో వెటర్నరీ జిల్లా అధికారి రవీందర్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ జిల్లా అధికారి స్వప్న, ఏఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, తాసిల్దార్ వరలక్షి ్మ, ఎంపీడీవో శంకర్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు,, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు ఆరోపణలను ఖండించిన తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా హాస్పిటల్‌లో నవారు మంచాలపై పేషెంట్లను పడుకోబెట్టి ట్రీట్‌మెంట్ అందించిన అంశంలో సోషల్ మీడియాలో వచ్చిన తప్పుడు ఆరోపణలను తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఖండిరచారు. జిల్లా ఆసుపత్రి భవనాలు శిథిలావస్థకు చేరగా కూల్చివేసి, నూతన భవనాలను ప్రభుత్వం నిర్మిస్తోందని ఆయన తెలిపారు. పాత భవనాలను కూల్చడంతో పక్కనే ఉన్న మాతా, శిశు ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి కెపాసిటీకి మించి 243 బెడ్లను ఏర్పాటు చేసి, పేషెంట్లకు వైద్యం అందిస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధులతో పేషెంట్ల సంఖ్య పెరిగిందని, ప్రస్తుతం 217 మంది మంది ఇన్‌పేషెంట్లకు చికిత్స అందిస్తున్నామని ఆయన తెలిపారు. బెడ్లు లేవన్న కారణంతో పేషెంట్లకు చికిత్సను నిరాకరించలేదని, ఫోల్డెడ్ బెడ్లు (నవారు) వేసి మరీ చికిత్స అందిస్తున్నామన్నారు. అదనపు బెడ్లు ఏర్పాటు చేసి మరీ, రోగులకు మంచి వైద్యాన్ని అందిస్తున్నప్పటికీ, డాక్టర్లు, వైద్య సిబ్బంది మనోధ్యైర్యాన్ని దెబ్బతీసేలా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం బాధాకరమని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం సంకుచిత మనస్తత్వంతో వ్యవహరించడం తగదని, ప్రభుత్వ ఆసుపత్రులపై తప్పుడు ప్రచారం చేయడం వల్ల ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఎంచుకుని ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పేద ప్రజలకు నష్టం చేకూర్చే పనులు మానుకోవాలన్నారు.

# ఎమ్మెల్యేను ఘోరావ్ చేసిన గ్రామస్తులు

## ఎమ్మెల్యే డౌన్, డౌన్ అంటూ నినాదాలు..

## కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తుల మధ్య తోపులాట

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికి వెళ్లిన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు చేదుఅనుభవం ఎదురైంది. గ్రామస్తులు తిరగబడి ఘోరావ్ చేయగా.. కాంగ్రెస్ నాయకుల పహారా నడుమ అక్కడి నుండి ఎమ్మెల్యే బయటపడ్డారు. తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లి గ్రామాన్ని గత ప్రభుత్వం గ్రామపంచాయతీగా ఏర్పాటు చేసింది. బాలయ్యపల్లితో పాటూ పక్కనే ఉన్న సాయబ్బపల్లిని కలిసి పంచాయతీగా ఏర్పాటు చేయగా.. ఇటీవల ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పర్యటించి పంచాయతీ భవనాన్ని సాయబ్బపల్లిలో నిర్మించేందుకు నిర్ణయించారు. దీన్ని బాలయ్యపల్లి వాసులు మొదటినుండి వ్యతిరేకిస్తున్నారు.అయితే రెండు గ్రామాల మధ్య ఏర్పాటు చేయాలి, లేకపోతే బాలయ్యపల్లిలోనే నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో నల్లగొండలో ఉన్నప్పుడు తరుచూ రెండు, మూడు కిలోమీటర్లు వెళ్లేవాళ్లమని, మళ్లీ సొంతపంచాయతీ అయినా తిరిగాల్సి వస్తుందని వారి వాదన. శుక్రవారం ఉదయం బాలయ్యపల్లి గ్రామపంచాయతీ భవనాన్ని సాయబ్బపల్లిలో ముగ్గు పోస్తుండగానే అక్కడకు చేరుకున్న బాలయ్యపల్లి వాసులు ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎమ్మెల్యే డౌన్, డౌన్ అంటూ నినదించారు. శంకుస్థాపన పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత తిరిగి వెళ్తుండగా ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తుండగా కాంగ్రెస్ నాయకులు వారించగా స్వల్ప వాగ్వాదం తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే సీరియస్ కాగా మరింత ఉద్రిక్తత చోటు చేసుకుంది. గ్రామస్తులు మరింత నిరసన వ్యక్తం చేయడంతో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కాంగ్రెస్ నాయకుని కారులో అక్కడి నుండి తరలించారు. ఎల్ఎండీ ఎస్ఐఐ శ్రీకాంత్ ఆరుగురు గ్రామస్తులను అదుపులోకి తీసుకుని స్టేషన్ తరలించారు.





# హైస్కూల్ విద్యా

# బోధనపై ప్రత్యేక దృష్టి సారించాలి

## విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠ్యాంశాల బోధన ఉండాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హవిద్యా శాఖపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. హైస్కూల్ విద్యా బోధనపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా పని చేయడంలో గాడిలో పడ్డాయని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని కలెక్టర్ తెలిపారు. హై స్కూల్ స్కూల్స్ లో పదవ తరగతి విద్యార్థుల పైనే ఎక్కువ శ్రద్ధ పెడుతున్నారని, 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కు పాఠ్యాంశాల బోధన బేసిక్స్ నుంచి నేర్పడం చాలా అవసరమని అన్నారు. ప్రతి సబ్జెక్టు పిల్లలకు సులభంగా అర్థం అయ్యేలా బోధన ఉండాలని, బోధన విధానాలలో రావాల్సిన మార్పుల పై సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80 శాతం పిల్లలకు పాఠ్యాంశాల పై కనీస పరిజ్ఞానం ఉండాలని అన్నారు. సబ్జెక్టు ఫోరం కాంప్లెక్స్ పరిధిలో ఏర్పాటు చేసి పాఠ్యాంశాలను మెరుగ్గా బోధించేందుకు పాటించాల్సిన పద్ధతుల గురించి చర్చించాలని, జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని, ఉపాధ్యాయులు ప్రతి పాఠ్యాంశం కు సంబంధించి టి.ఎల్.ఎం తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పి.ఎం.కే.ఎస్.వై ప్రతిపాదనలు మూడు రోజులలో అందించాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

## ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 ప్రతిపాదనల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 22, ప్రభాతవార్త :

పి.ఎం.కే.ఎస్.వై ప్రతిపాదనలు 3 రోజులలో అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 ప్రతిపాదనల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీ పరిధిలో క్లస్టర్ వాటర్ షెడ్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం క్రైటిరియా, వేయిటేజ్ ఎంపిక చేయాలని అన్నారు. ప్రతి నీటి చుక్కను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ పంట పోలాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం..హర్ కేత్ కో పానీ.. నినాదంతో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 పథకం ప్రవేశ పెట్టిందని అన్నారు.గ్రామాల్లో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 క్రింద నూతన ప్రతిపాదనలు శాఖల వారీగా 3 రోజులలో తయారు చేసి డి.ఆర్.డి.ఏ కు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, సిపిఓ మల్లేశం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆఫజలి బేగం, జిల్లా హార్టికల్చర్ అధికారి లత సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వెల్దిలో ఉపాధి హామీ పనుల జాతర

మానకొండూర్, ప్రభాతవార్త:



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వెల్ది గ్రామ ప్రత్యేక అధికారి, మండల పశువైద్యాధికారి డాక్టర్. అరవింద రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెల్ది గ్రామంలో ఉపాధి హామీ పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన మధ్యల అరుణ నూతనంగా నిర్మించిన పశువుల పాక షెడ్ ను ప్రత్యేక అధికారి ప్రారంభించారు. అలాగే మడికంటి శ్రీనివాస్ పశువుల పాక నిర్మాణం కోసం ముగ్గు పోశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి అరవింద రెడ్డి మాట్లాడుతూ.. మహత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నాడి కంపోస్ట్, పశువుల పాకను పాడి రైతులు నిర్మించుకుంటే, పశువుల పాక కోసం రూ. 88000/, నాడి కంపోస్ట్ 11500 రూపాయలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. ముందుగా గ్రామ పల్లె ప్రకృతి వనంలో ఉపాధి హామీ పనుల జాతర సందర్భంగా ఉపాధి హామీ కూలీలు స్వీట్లు పంపిణీ చేపట్టి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం 100 రోజులు పనులను పూర్తి చేసుకున్న ఉపాధి హామీ కూలీలకు ప్రత్యేక అధికారి ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్. సుస్మితా రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గడమల్ల ధర్మేందర్, ఉపాధి హామీ కూలీలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పనుల జాతర గ్రామ సభ లో గందరగోళం

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లో శుక్రవారం రోజున జరిగిన పనుల జాతర కార్యక్రమం గందరగోళంగా జరిగింది. పనుల జాతర గురించి కాకుండా రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న వారికోసం గ్రామ సభ అంటూ అధికారులు, ఆర్ అండ్ బీ శాఖ వారు లేకుండా గ్రామ సభ ఎలా నిర్వహిస్తారు అంటూ పంచాయతీ కార్యదర్శి పై గ్రామస్తులు ధ్వజమెత్తారు.దీంతో సభలో గందరగోళం నెలకొంది. అందు కోసం మరో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు పట్టుబట్ట డంతో వాయిదా వేశారు. అనంతరం పనుల జాతరలో భాగంగా గ్రామం లో పెండింగ్ లో ఉన్న పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం, హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణాలు ఎప్పుడు పూర్తి చేస్తారని నిలదీశారు.సభావేదికపై ప్రోటోకాల్ పాటించలేదని పనుల జాతర కార్యక్రమానికి హాజరైన సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి ని వేదికపైకి పిలవకపోవడం పై సభలో సర్వత్రా విమర్శలు వ్యక్తం అయినవి.ఈకార్యక్రమం లో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్, కార్యదర్శి సంపత్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి,వివిధ పార్టీల నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ మంత్రి వివేక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆరెల్లి మల్లేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ సెక్రటేరియట్‌లో మంత్రి వివేక్ వెంకటస్వామిని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ కలిసి మంత్రిగా నియమిత్కులైన సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సంకే రామ్మూర్తి, రాజు యాదవ్ తదితరులున్నారు .

## అత్తింటి వేధింపులకు వివాహిత ఆత్మహత్య

మానకొండూర్ ,ప్రభాతవార్త:



మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన పిల్లి శైలజ (28) అనే వివాహిత అత్తింటి వేధింపులకు భరించలేక ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి మృతి చెందినట్లు శుక్రవారం తెలిపారు. మానకొండూరు సిఐ సంజీవ్ తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామానికి చెందిన గోనెల తిరుమలయ్య కు ముగ్గురు కూతుర్లు. రెండవ కూతురు శైలజను ముంజంపల్లి గ్రామానికి చెందిన పిల్లి నాగరాజుకు 2021 సంవత్సరంలో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వివాహం జరిగిన కొంతకాలం శైలజ దంపత్య జీవితం సజావుగా కొనసాగింది. గత కొంతకాలంగా భర్త నాగరాజు, అత్తమామ ఎల్లవ్వ మల్లయ్య, బావ సంతోష్, తోడికోడలు మమత వేధింపులకు , అనుమానంతో గురి చేయడంతో కుటుంబ సభ్యుల వేధింపులు భరించలేక శైలజ ఆత్మహత్య చేసుకుని మృతి చెందిందని మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శైలజ భర్త వారి కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. 20 రోజుల వ్యవధిలోనే మండలంలోని గంగిపల్లి, ముంజంపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వివాహితలు అత్తింటి వేధింపులకు మృతి చెందారని పలువురు అనుకుంటున్నారు.

## 31లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈ నెల 31లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువులకై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్ లో 60 కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని, టోఫెల్ జి.ఆర్.ఈ.జి మ్యాట్‌లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని తెలిపారు. ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు https://telanganaepasscbbgov.in ద్వారా ఆగస్టు 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ , బి.వినోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ప్రపంచ జానపద కళల దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం స్ఫూర్తి భవన్‌లో ప్రపంచ జానపద కళల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటం, డప్పు, లంబాడి కళారూపాలకు చెందిన అల్లాడి లలిత, గోశిక పద్మ, లలితా నాయక్, బడికెల సుమలత, ఆసాల కొమురయ్య, చిలుముల వెంకటస్వామి, దూడపాక సతీష్, మాతంగి సదానందం 8 మంది కళాకారులను శాలువాలు కప్పి ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కనకం రమణయ్య మాట్లాడుతూ 1926వ సంవత్సరంలో ఆగస్టు 22 తేదీన అమెరికాలో హెరాల్డ్ లూయిస్ ప్రపంచ జానపద కలల దినోత్సవంగా ప్రకటించినాడని ప్రపంచ జానపద కళల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు జానపద గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట్ల రాజమౌళి, పానుగంటి అంజలి, నాగుల శ్రీనివాస్, కారుపాకల మాధవి, అట్ల జగ్గయ్య, ఎల్.వెంకటేశ్వరరావు, డి.రాజేశ్వరరావు, బీరుక లక్ష్మణ్, కనుమల్ల సుజాత, కుమ్మరి లక్ష్మి దేవి, రాజేశ్వరీ, సంపత్ తదితరులున్నారు.

## హోం గార్డుకి ఆర్థిక సాయం అందించిన సిపి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



విధి నిర్వహణలో అనారోగ్యానికి గురైన ఓ హోం గార్డుకి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మానవత్వంతో అండగా నిలిచారు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శివకుమార్, హై బీపీ కారణంగా కంటి చూపు కోల్పోయారు. శివకుమార్ కంటి చూపును తిరిగి తీసుకురావడానికి కరీంనగర్‌లో చికిత్స చేసినా నయం కాలేదు. దీనితో మెరుగైన వైద్యం కోసం అతడిని హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా అశోక్ వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1.5 లక్షల ఆర్థిక సహాయాన్ని పోలీస్ కమిషనర్ అందించారు.కమిషనర్ చొరవతో హోమ్ గార్డు శివకుమార్ కు మెరుగైన వైద్యం లభించి ప్రస్తుతం ఆయన కంటి చూపు పూర్తిగా తిరిగి వచ్చి తిరిగి విధుల్లో చేరాడు. హోం గార్డుకి అండగా నిలిచి, మానవత్వాన్ని చాటుకున్న కమిషనర్‌ను, శివకుమార్ కుటుంబ సభ్యులు, తోటి ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పోలీసు కుటుంబంలో ఎవరికి ఇబ్బంది వచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## హైనా దాడిలో పాడి లేగ దూడ మృతి

చిగురుమామిడి, ప్రభాతవార్త :



చిగురుమామిడి మండలం లో క్రూర మృగం హైనా దాడుల్లో ఎన్నో పాడి జంతువులు చనిపోతున్నాయి. ఇందులో భాగంగా సుందరగిరి గ్రామం లో గురువారం రోజున రాత్రి గ్రామానికి చెందిన చిల్ల వెంకన్న పెంచుకుంటున్న వ్యవసాయ పాడి లేగ దూడ హైనా దాడిలో మృతి చెందినట్లు ప్రభాత వార్తకు తెలిపి గొల్లుమన్నాడు. రైతు మాట్లాడుతూ శుక్రవారం రోజున ఉదయం వెళ్లి చూడగా వ్యవసాయ పొలం వద్ద ఉంచిన లెగదూడ పై హైనా దాడి చేసి కొన్ని భాగాల్ని మాత్రమే తిని వదిలి వేసిందన్నాడు. సంఘటన స్థలాన్ని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సందర్శించి రైతుకు తగిన జాగ్రత్తలు, సలహాలు, సూచనలు చేశారు.

## పశువుల పాక నిర్మాణాలు సద్వినియోగం చేసుకోవాలి

చిగురుమామిడి, ప్రభాతవార్త :



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా రైతు నిర్మించుకున్న పశువుల పాకను హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి శుక్రవారం రోజున ప్రారంభించారు. రైతులు పశువుల పాక నిర్మాణానికి సంబందించిన పూర్తి బిల్లు అమోంట్ ప్రభుత్వమే ఇస్తుందని, కాబట్టి వీలైనంత ఎక్కువ సంఖ్యలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గొల్లెన సంపత్, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ తాళ్లపెల్లి సత్యనారాయణ, కాంగ్రేస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# ఫొటోగ్రాఫర్లు టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కె హుస్సేన్
- ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు
-100 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లకు ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మారుతున్న ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా ఫోటో గ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలని తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ అన్నారు. గురువారం రాత్రి స్థానిక నందన గార్డెన్‌లో పెద్దపల్లి జిల్లా ఫోటోవీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కుటుంబ భరోసా పథకాన్ని ప్రవేశ పెట్టామని, ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు చనిపోయిన 140 మంది ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు 2 కోట్లపైగా ఆర్థిక సహాయం అందించామన్నారు. ఫోటోగ్రాఫర్ల పిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక చేయూత, రెండు నెలల పాటు పనిచేసుకోలేని స్థితిలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లాలోని 100 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. జిల్లా వ్యాప్తంగా ఒకేరేట్ల పట్టికను ఆవిష్కరించారు. కుటుంబ భరోసా లో ఉండి మరణించిన రామగుండం అసోసియే షన్ సభ్యులు కడమంచి దినేష్‌కు చెందిన 4,20,000రూపాయల చెక్కును అసోసియేషన్ బాధ్యులకు అందించారు. ఉన్నత చదువుల కొరకు పది మంది విద్యార్థులకు ఐదు వేల రూపాయల చొప్పున చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరివి, సౌత్ ఇండియా ప్రతినిధి, పూజా ల్యాబ్ అధినేత రాజేష్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమాల కేదార్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కోశాధికారులు తుమ్మ చందు, మధు, మంచిర్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు అప్పాసు రామన్న, శ్వాస తిరుపతి, ముక్కెర శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ఎండి ఇర్ఫాన్, అల్లం సతీష్, పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్, జిల్లాలోని పట్టణ, మండల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, జిల్లా సలహాదారులు, జిల్లా కమిటీ సభ్యులు, ఫోటోగ్రాఫర్లున్నారు.





# కబ్జా చేసి ఏర్పాటు చేసిన టేలాను తొలగించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



12వ డివిజన్‌లోని కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ బాబు మియా స్థలాన్ని కబ్జా చేసి ఏర్పాటు చేసి టేలాను తొలగించాలని రామగుండం నగర కమిషనర్, సింగరేణి ఆర్జీ 1 జీఎంకు విన్నవిస్తూ నగర అధికారులకు ధర్మ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు కనకం గణేష్ శుక్రవారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టేలా వల్ల డివిజన్ నుంచి వచ్చి పోయే వారికి టర్నింగ్‌లో వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఈ టేలాను తొలగించి భూ కబ్జాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పోక్సో కేసులో నిందితునికి 10సంవత్సరాల కఠిన కారాగార జైలుశిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

గోదావరిఖని గాంధీ నగర్‌కు చెందిన షేక్ సర్వర్‌కు పోక్సో కేసులో నిందితునికి 10 సంవత్సరాల కఠిన కాగాగార గ జైలు శిక్ష, 5వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి కె.సునీత తీర్పు ఇచ్చారు. షేక్ సర్వర్ గోదావరిఖని గాంధీ పార్క్ స్కూల్‌లో స్వీపర్‌గా విధులు నిర్వహించేవాడు. 2019లో అదే పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని ఆమె క్లాస్ రూమ్‌లో ఉండగా సర్వర్ రూమ్ డోర్స్ క్లోజ్ చేసి బాధిత బాలికను అత్యాచారం చేసే ప్రయత్నంతో తన దగ్గరికి వెళ్ళి తనపై పడుకొని చేతులు వేసి అసభ్యకరంగా ప్రవర్తించటంతో అమ్మాయి అతని నుంచి విడిపించుకునేందుకు ప్రయత్నించగా, ఆమెను చేతులతో కొట్టి ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని బెదిరించి వెళ్లిపోయాడు. ఈ మేరకు బాధిత బాలిక ఇంటికి వచ్చి విషయం తెలుపగా, కుటుంబ సభ్యులు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు. అప్పటి వన్‌టౌన్ సిఐ వర్ల రమేష్ కేసు నమోదు చేశారు. ఏసిపి ఉమేందర్ ఈ కేసును పరిశోధన ప్రారంభించి, విచారణ చేసి, నేరస్తున్ని అరెస్ట్ చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపారు. తదుపరి నేర పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. పెద్దపల్లి కోర్టులో కేసు విచారణ జరగగా, జడ్జి కె.సునీత ఇరువురి వాదనలు విని నేరం చేసినట్లు రుజువు కావడంతో అతనికి ఈ శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్య పాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ అరుగొండ సతీష్ కుమార్, సిఎంఎస్ పి.కోటేశ్వర్ రావులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అభినందించారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేశాకే ఎన్నికలు నిర్వహించాలి

ఈ నెల 25న సత్యాగ్రహ దీక్షకు మద్దతు ఇచ్చి విజయవంతం చేయండి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేశాకే ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణ విజ్ఞప్తి చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా సత్యాగ్రహ దీక్ష ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానికసంస్థల ఎన్నికలను నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య చేపట్టబోయే సత్యాగ్రహ దీక్షకు జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి మద్దతు తెలపాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా బీసీలు రిజర్వేషన్ల విషయంలో అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి(6) ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని గుర్తు చేశారు. అయినప్పటికీ, ప్రభుత్వాలు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కూడా బీసీల రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే రాజకీయాలకు అతీతంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ దీక్షకు రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని మించి రిజర్వేషన్లు కల్పించేందుకు గల చట్టపరమైన అవకాశాలను పరిశీలించి, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలనివారు ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం ప్రసాద్, జిల్లా యూత్ అధ్యక్షులు నోమూరి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు కర్రె కుమార్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి బొద్దుల అరుణ, బింగి రాజు, మల్యాల సంజీవ్, కందుకూరి సత్యనారాయణ, పసు గట్ల శేఖర్ గౌడ్, బొమ్మకుంట రవి, రంగు రాజేష్ గౌడ్ తదితరులున్నారు.



# ఘనంగా వాసవి మాత లక్ష్మీదేవి లక్షగాజుల, కుంకుమ పూజలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



శ్రావణ మాసపు చివరి శుక్రవారం సందర్భంగా గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఆర్యవైశ్య భవన్‌లో ఆర్యవైశ్య మహిళలు ఘనంగా వాసవి మాతా లక్ష్మీదేవి లక్షగాజుల కార్యక్రమం, కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పాల్గొని ఆర్యవైశ్య మహిళలతో కలిసి పూజలు చేశారు. కందుల సంధ్యారాణి మాట్లాడుతూ సాంప్రదాయాల పరిరక్షణతోపాటు మహిళల ఐక్యత, అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు మరింత ప్రోత్సాహం కలిగిస్తాయన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్యవైశ్య మహిళలకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గిశెట్టి హారిక, యాద మమత, బూర్ల అమూల్య, వెనిశెట్టి రేఖ, శరణ్య, స్వరూప, కళ్యాణి, నటరాజ శేఖర్, కుక్కాడపు మురళీ, దుగ్గిసెట్టి శ్రీనివాస్, చొక్కారపు వెంకటేశ్వర్, శ్రీరామ్, చిద్రాల రవీందర్, యాద రాము, జక్కన బాలు, శిలారపు కళ్యాణ్, బూడిద హర్ష తదితరులున్నారు.

# పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై గ్యాంగ్ ఫైల్స్ ఓపెన్ చేయాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై గ్యాంగ్ ఫైల్స్ ఓపెన్ చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ శుక్రవారం కమిషనరేట్ కార్యాలయ ములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతంలో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తులో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని ముఖ్యలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలన్నారు. గతం లో నమోదైన పెండింగ్‌లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగంగా స్పందించాలని తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తనివ్వొద్దన్నారు. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, ప్రతి మండప నిర్వాహకుల వివరాలు తీసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టినా, ఇతరులకు పంపించినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కమిషనరేట్ పోలీసు కార్యాలయంలో సోషల్ మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని నిరంతరం సామాజిక మాధ్యమ పోస్టులను పరిశీలిస్తామని సీపీ తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 2025 సంవత్సరంలో ఇప్పటి వరకు గంజాయి నియంత్రణ, నిర్మూలనలో భాగంగా గంజాయి అక్రమ రవాణా, సరఫరా ప్రత్యేక నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకొని గంజాయి నియంత్రణ చేస్తూ పెద్దపల్లి జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్‌అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తిప్రతిష్టలు ఆధారపడి ఉంటా యని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీలు ఎ.భాస్కర్, కరుణాకర్, ఏసీపీలు మల్లారెడ్డి, ఏసీపీ ఎం.రమేష్, ఆర్.ప్రకాష్, జి.కృష్ణ, రవికుమార్, శ్రీనివాస్, ప్రతాప్, ఎ.జ శ్రీనివాస్ తదితరులున్నారు.

# యూరియా సరఫరాలో ప్రభుత్వాలు విఫలం

**-- సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు**

**వీణవంక, ప్రభాత వార్త:** తెలంగాణకు యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంకరి సంపత్ అన్నారు. శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రుల నిర్లక్ష్యం కారణంగా యూరియా కోసం గ్రామీణ ప్రాంతాలలోని సొసైటీ ల వద్ద రైతులు



పడిగాపులు కాసిన బస్తాలు దొరకక పోవడంతో మరోపక్క పంటలు దిగుబడి రాదని ఆందోళనతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ నుండి మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు రాష్ట్రానికి రావలసిన 2.5 మెట్రిక్ టన్నుల యూరియాను తీసుక రావడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, మొదటి నుండి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి చూపుతుందని, ఇప్పటికైనా మంత్రులు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని యూరియా ను రాష్ట్రానికి తీసుక రావాలని ఆయన డిమాండ్ చేశారు. లేనట్లయితే సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్, మంత్రి రవి, కీర్తి శివ, రమేష్, నాగరాజు, కొమురయ్య, రాజు, రాజేష్, ఒదేలు తో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.

# ఖురేషి మసీదులో రెండు సిసి కెమెరాలు అమర్చిన సిఐ రామకృష్ణ గౌడ్

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

నేరాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకమని జమ్మికుంట పట్టణ సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ అన్నారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఉత్తర్వుల మేరకు నేను సైతం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జమ్మికుంట పట్టణంలో గల ఖురేషి మసీదులో జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ రెండు సిసి కెమెరాలు అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేటి రోజులలో జరుగుతున్న నేరాలను అదుపు చేయడానికి తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా నేను సైతం కార్యక్రమంలో భాగంగా సిసి కెమెరాలు అమర్చడం జరిగిందని ఆయన తెలిపారు. నేరాలు జరిగినప్పుడు సిసి కెమెరాల సహాయంతో నేరస్తులను గుర్తించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్, ఎస్ఐ సతీష్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కులవృత్తులు, వ్యాపారుల ఉపాధి కరువు

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్రంలో రాజస్థానీ రాష్ట్ర వ్యాపారుల వ్యాపారం తీరు బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యాపారాలను తలపిస్తున్నాయని, పొట్టకూటి కోసం రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల నుండి వలస వచ్చిన వ్యాపారులు తెలంగాణ రాష్ట్రంలోని వ్యాపారుల, కార్మికుల పొట్టను కొడుతూ ఉపాధి లేకుండా చేస్తున్నారని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఇతర రాష్ట్రాల వ్యాపారుల నుండి స్థానిక వ్యాపారుల, కులవృత్తి కార్మికుల ఉపాధిని పరిరక్షించాలని జమ్మికుంట శ్రీ విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపాక శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర సంఘ నాయకుల పిలుపు మేరకు శుక్రవారం ఇతర రాష్ట్రాల వ్యాపార విధానాలపై బందుకు పిలుపునిచ్చారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక సిఐ రామకృష్ణ గౌడ్, పోలీసులు విశ్వకర్మ కార్పెంటర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ముందస్తు అరెస్టులో ఉమ్మడి సూరచారి, కైరోజు రాజమోళి చారి, దురిశెట్టి రాజు చారి, పోలోజు రవీంద్ర చారి, ఉమ్మడి రవీంద్ర చారి, కందారపు రాజేష్ చారి, కైరోజు సంపత్ చారి, ఉమ్మడి సంపత్ చారి, ఐలాపురం శ్రీనివాస్, శ్రీపెల్లి సదానంద చారి, ఉమ్మడి రాజయ్య చారి, చెల్లోజు సదానందం చారి, బండ్ల రమేష్ చారి, సజ్జనకు సమ్మయ్య చారి, సజ్జనపు వీరాచారి, క్రాంతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతర గ్రామ అభివృద్ధికి ప్రతీక

**-- ఎంపిడివో బాబు**



**కమలాపూర్, ప్రభాత వార్త:** పనుల జాతర గ్రామ అభివృద్ధికి ప్రతీక అని ఎంపిడివో బాబు పేర్కొన్నారు. కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శ్రీరాములపల్లి గ్రామంలో గొర్రె స్రవంతి కి నిర్మించిన పశువుల పాకను ప్రారంభించారు. ఈ పశువుల పాక నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా జరిగింది. అనంతరం శనిగరం గ్రామపంచాయతి పరిధిలో తుమ్మనపల్లి రమేష్, రజిత దంపతులు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించుకున్న పశువుల పాక, నా డబ్ కంపోస్ట్ పిట్, హజోలా నిర్మాణాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి మధు, పంచాయతి కార్యదర్శి ప్రవళిక, ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ కార్తీక్ పాల్గొన్నారు. అదే విధంగా శనిగరం గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద 90 వేల రూపాయలతో మంజూరైన డ్రైనేజ్ చివర ఇంకుడు గుంత నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్ కింద జరిగింది. తదనంతరం గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో తుమ్మనపల్లి రమేష్, రజిత దంపతులను సన్మానించారు. వారు ఉపాధి హామీ పథకంలో 15 సంవత్సరాల క్రితం టేకు ప్లాంటేషన్ చేసుకొని దాని ద్వారా వచ్చిన కలపను తమ ఇందిరమ్మ గృహానికి ఉపయోగించుకున్నారు. ఈ దంపతులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా శనిగరం గ్రామపంచాయతి కార్యదర్శి ప్రవళిక ని సన్మానించారు. ఆమె పంచాయతీని శానిటేషన్, ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ గృహాల నిర్మాణం వంటి అన్ని రంగాలలో ముందంజలో ఉంచారు. ఆ గ్రామంలోని క్షేత్ర సహాయకున్ని, మల్టీపర్పస్ వర్కర్లను, ఎక్కువ రోజులు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలీలను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండలంలోని పంచాయతి కార్యదర్శులందరిని అభినందించారు. వారు పనుల జాతర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సౌకర్యాలతో జీవితాలను మెరుగుపరచుకోండి

**-- మండల ప్రత్యేక అధికారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి లక్ష్మణ్**



**కమలాపూర్, ప్రభాత వార్త:** ప్రభుత్వ సౌకర్యాలతో జీవితాలను మెరుగుపరచుకోండని మండల ప్రత్యేక అధికారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి లక్ష్మణ్ తెలిపారు. కమలాపూర్ మండలంలో పనుల జాతర కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఎస్. లక్ష్మణ్ పాల్గొన్నారు. ఆయన గూనిపర్తి, అంబాల గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి యజమానులందరూ తమ ఇళ్లలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. అదే సమయంలో ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇంకుడు గుంతలు, పశువుల దొడ్లు, కోళ్ళ ఫారాలు వంటి సౌకర్యాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఉపాధి హామీ కూలీ, ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను మండల ప్రత్యేక అధికారి లక్ష్మణ్, మండల పంచాయతీ అధికారి చేతన్ రెడ్డి సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం వల్ల ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవడానికి ప్రోత్సహించబడ్డారు. అదే విధంగా అంబాల గ్రామంలో గోల్కొండ శంకర్ కు మంజూరైన పశువుల దొడ్డి నిర్మాణ పనులకు మండల ప్రత్యేక అధికారి లక్ష్మణ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ పనుల జాతర కార్యక్రమం ద్వారా ప్రజలు తమ జీవన స్థితిగతులను మెరుగుపరుచుకోవడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల పంచాయతి అధికారి చేతన్ కుమార్ రెడ్డి, సెక్రటరీలు ఎం. శ్రీనివాస్, యాక లక్ష్మి, టీపే మానస, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా చేసుకోవాలి

**-- డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు**




**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** ప్రతి ఒక్కరూ విధిగా సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు అన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ, కృష్ణ కాలనీ కూడలి వద్ద జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు (సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు) నిర్వహించారు. ఈ క్యాంప్ లో ఐసిటిసి విభాగం పాల్గొని హెచ్ఐవి, హెపటైటిస్-బి వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అలాగే ఆరోగ్య శాఖ సిబ్బంది బిపి, షుగర్, టిబి, మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని, సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్-బి, టిబి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బిపి, షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని, తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని అన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు వ్యాపించు విధానం, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, డ్రైడే ప్రత్యేకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్, హెల్త్ హెడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్లు రత్నకుమారి, దేవేందర్ రెడ్డి, ఐసిటిసి కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్స్ రామకృష్ణ, ఇబ్రహీం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపాలిటి డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలి

**-- మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్**




**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** అర్హులైన పేదలకు కేటాయించిన నివేశన స్థలాల్లో అక్రమంగా డంపింగ్ యార్డ్ కు కేటాయించడం సిగ్గుచేటని, వెంటనే డంపింగ్ యార్డ్ ని ఎత్తివేసి ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం అర్హులైన పేదలతో ఎమ్మార్వో కార్యాలయం వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ రమేష్ బాబుకు వినతి పత్రం ఇచ్చారు. సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని ఆర్డీవో రమేష్ బాబు హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటి సభ్యులు బాసిర సంపత్ రావు, దండిగారి సతీష్, కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, అర్హులైన పేద లబ్ధిదారులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, గూడెం రాజు, ఎండి. ఫయాజుద్దీన్, కనకం సరోజన, మేకల రాజేందర్, దామెర సంతోష్, విజయ, మార్త కృష్ణవేణి, సుమతి, మధునయ్య, సమ్మయ్య, హేమలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతరను ప్రారంభించిన మండల ప్రత్యేక అధికారి...

**వీణవంక, ప్రభాత వార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్య క్రమంలో భాగంగా శుక్రవారం వీణవంక మండలంలోని 26 గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో నిర్మించుకున్న పశువుల పాక లను మండల ప్రత్యేకాధికారి సల్మాన్ రాజు, ఎంపిడిఓ మెరుగు శ్రీధర్ లు ప్రారంభించారు. అదే విధంగా గంగారం గ్రామములో ఎంపివో చెక్ డ్యామ్, మల్లన్న పల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో పశువుల పాకలకు ముగ్గులు పోశారు. మిగతా గ్రామాల్లో ఆయా గ్రామాల ప్రత్యేకాధికారి, పంచాయతీ సెక్రటరీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్ట్ అధికారి గట్టు స్వామి, ఈసి రాజ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ లు బిక్షపతి, సుమలత, పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.